జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523




సంపుటి 6 సంచిక 52 | హైదరాబాద్, డిసెంబరు 17 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00


20 ఏళ్ల తర్వాత...

ఐఎస్బీలో 20 సంవత్సరాల వసంతోత్సవానికి హాజరైన చంద్రబాబు

# నన్ను గుర్తుపట్టకున్నా హ్యాపీ

## రాష్ట్రం విడిపోయింది.. అయినా నా రికార్డును ఎవరూ మార్చలేరు: చంద్రబాబు



హైదరాబాద్: హైదరాబాద్‌ను టెక్ హబ్‌గా తీర్చిదిద్దడంలో తన పాత్ర గురించి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. "విజన్ 2020" అని తాను ఆనాడు చెబితే వెకిలిగా మాట్లాడిన వాళ్లంతా.. ఆ విజన్ వల్ల అవతరించిన టెక్ హైదరాబాద్ ను చూసి కాలక్రమంలో కనువిప్పు పొందారని పేర్కొన్నారు. ఇప్పుడు తాను విజన్ 2029 తో ముందుకు పోతున్నానని చెప్పారు. హైదరాబాద్ లోని ఐఎస్బీలో జరిగిన 20 సంవత్సరాల వసంతోత్సవంలో చంద్రబాబు మాట్లాడారు. " 20 ఏళ్ల తర్వాత నన్ను గుర్తుపట్టకున్నా నేను హ్యాపీ!! రాష్ట్రం విడిపోయింది.. అయినా నా రికార్డును ఎవరూ మార్చలేరు" అని ఆయన ఆసక్తికర కామెంట్స్ చేశారు. బిల్ గేట్స్ తో తన తొలి మీటింగ్ కు సంబంధించిన పలు విశేషాలను ఈసందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "బిల్ గేట్స్ ఇండియాకు వస్తున్నారని తెలుసుకొని ఆయన అపాయింట్మెంట్ కోసం నేను ట్రై చేశాను. నేను ఆయన అపాయింట్మెంట్ అడిగితే.. రాజకీయ నాయకులతో నాకేం పని అని బిల్ గేట్స్ అన్నారట. ఎట్టకేలకు నాకు ఆయన అపాయింట్మెంట్ ఇచ్చారు. కేవలం 10 నిమిషాల కోసమే నాకు అపాయింట్మెంట్ ఇచ్చారు. అయితే హైదరాబాద్ ను టెక్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలపై నేను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తుంటే బిల్ గేట్స్ ఆసక్తిగా విన్నారు. దీంతో కేవలం 10 నిమిషాలనుకున్న మీటింగ్.. దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగింది. భారతీయుల సామర్థ్యాన్ని మీరు గుర్తించండి.. మా ఇండియన్స్ మ్యాథ్స్ లో చాలా ఫాస్ట్.. బ్రిటీష్ వాళ్లు మాకు ఇంగ్లిష్ నేర్పించి వెళ్లారు. దాంట్లోనూ మా వాళ్లు ఫాస్ట్ అని బిల్ గేట్స్ కు వివరించాను. హైదరాబాద్ లో మైక్రో సాఫ్ట్ ఆఫీసు పెట్టమని కోరాను. అయితే అది అసాధ్యమని వెంటనే చెప్పిన బిల్ గేట్స్.. కొన్నాళ్లకే మనసు మార్చుకొని ఇక్కడ ఆఫీసు పెట్టారు. ఆ తర్వాత ఎన్నో టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీలు హైదరాబాద్ కు క్యూ కట్టాయి. అనంతరం ఎంతో కష్టపడి ఐటీ కంపెనీలకు నిలయంగా ఉండేలా హైటెక్ సిటీని నిర్మించాం" అని చంద్రబాబు వివరించారు.

# నడ్డా.. ఇది పోరాటాల గడ్డ..: హరీశ్‌రావు

## హిమాచల్‌లో బొక్క బొర్లా పడ్డ నడ్డా.. తెలంగాణలో డైలాగులు కొట్టడమా..?



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వంపై నోరు పారేసుకున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాపై రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. నడ్డా.. ఇది పోరాటాల గడ్డ అని హరీశ్‌రావు హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తిట్ల పురాణంతోనో, బట్ట కాల్చి మీదేయడం ద్వారానో, బురద జల్లడం ద్వారానో, కేసులు పెట్టడంతోనో, దాడులు చేయడం ద్వారానో తెలంగాణ ప్రజల మనసు గెలవలేరు. మీరు గెలవాలంటే.. గుజరాత్‌కు ఇచ్చినట్లు ప్యాకేజీలు ఇవ్వండి. ఎన్నికల ముందు గుజరాత్‌కు లక్షల కోట్ల ప్యాకేజీలు ఇచ్చినటు వంటి ప్యాకేజీ ఇవ్వండి. అసలు హక్కుగా రావాల్సిన పైసలు ఇవ్వండి. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయకురూ. 24 వేల కోట్లు ఇవ్వమని నీతి ఆయోగ్ చెప్పింది. అవి ఇచ్చి తెలంగాణ ప్రజల మనసు గెలవండి. 15వ ఆర్థిక సంఘం తెలంగాణకు రూ. 5, 374 కోట్ల ఇవ్వాలని సిఫారసు చేసింది. అవి ఎప్పుడు ఇస్తారో చెప్పండి నడ్డా. ఈ దేశ చరిత్రలో ఆర్థిక సంఘం చెప్పింది చెప్పినట్లు అమలైంది. మరి ఒక్క తెలంగాణలో ఎందుకు అమలు కావడం లేదో చెప్పాలి. ఆర్థిక సంఘం నివేదికను గత ప్రభుత్వాలు తూచా తప్పకుండా అమలు చేశాయి. మరి తెలంగాణలో ఎందుకు అమలు కావడం లేదు. బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలి. తెలంగాణ పట్ల కుట్రపూరిత, పక్షపాత వైఖరి కాదా? తెలంగాణ ప్రజలను ఆర్థికంగా ఇబ్బంది పెట్టే కుట్ర కాదా? డబ్బులు ఇవ్వకుండా, పనులు జరగుతలేవు అని చెప్పడం కుట్ర కాదా? అని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రూ. 15 వేల కోట్ల ఎఫ్ఆర్‌బీఎంలు ఆపి, బోరుబావుల కాడ మీటర్లు పెట్టలేదని రూ. 12 వేల కోట్లు, ఆర్థిక సంఘం చెప్పిన రూ. 5,374 కోట్లు ఆపి, నీతి ఆయోగ్ చెప్పిన రూ. 24 వేల కోట్లు ఇవ్వకుండా, రాష్ట్రానికి డబ్బులు ఇవ్వకుండా ఆపి, ఇంకోవైపు రాష్ట్రంలోకి వచ్చి అది అమలైతలేదు.. ఇది అమలైతలేదు అని చెప్పి జీతాలు లేటు వస్తున్నాయని మాట్లాడటం మీ కుట్ర కాదా? దీనికి సమాధానం ఏంటి? బీజేపీ నాయకులు సభ పెట్టుకుంటే అభ్యంతరం లేదు. ఈ రాష్ట్రానికి మీరు చేసిన మేలు ఏంటో చెప్పాలని హరీశ్‌రావు నడ్డాను డిమాండ్ చేశారు. **(మిగతా 2లో..)**

# తెలంగాణ జర్నలిస్టుల కృషిని గౌరవిస్తున్నాం :కేసీఆర్



హైదరాబాద్ : తెలంగాణ జర్నలిస్టులతో తనది ఉద్యమ సంబంధం అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర సాధన కోసం సాగిన పోరాటంలో తెలంగాణ జర్నలిస్టుల కృషిని గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ జర్నలిస్టులకోసం వంద కోట్ల నిధిని ఏర్పాటు చేసిందని సీఎం తెలిపారు. మీడియా అకాడమీ ద్వారా జర్నలిస్టులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటూ వస్తుందన్నారు. అక్రిడేషన్లు సహా జర్నలిస్టులకు అందాల్సిన అన్ని ప్రత్యేక సౌకర్యాలను అందిస్తున్నదని, ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని విధంగా జర్నలిస్టు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందనీ సీఎం కేసీఆర్ తెలిపారు. భారత రాష్ట్ర సమితి ఏర్పాటు సందర్భంగా అభినందనలు, తమకు సంఘీభావం తెలిపేందుకు ఢిల్లీకి వచ్చిన మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఇతర జర్నలిస్టు నేతలతో సీఎం కేసీఆర్ శుక్రవారం మరోసారి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నేతలు పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పలు జర్నలిస్టు సమస్యలపై చర్చించారు. సానుకూలంగా స్పందించిన సీఎం కేసీఆర్, ఇంకా ఏవైనా సమస్యలుంటే పరిస్థితులను బట్టి చర్చించి పరిష్కరించుకుందామని చెప్పారు. తెలంగాణ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ (ఐజేయు) జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టు విషయాలపై సమన్వయం చేయాలని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌ను సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్, అవ్వారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## భారత రత్న అమితాబ్‌జీ.. మమతా బెనర్జీ నినాదం

కోల్‌కతా: బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్‌కు భారత రత్న ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. కోల్‌కతాలో జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. అమితాబ్ ఓ లెజెండ్ అని, ఇండియాకు ఐకాన్ అని, ఆయనకు భారత రత్న ఇవ్వాలని అన్నారు. అధికారికంగా కాకపోయినా.. బెంగాలీల గొంతును వినిపిస్తున్నామని, భారత రత్న అమితాబ్‌జీ అంటూ ఆమె నినాదం చేశారు. చిత్ర పరిశ్రమకు అమితాబ్ చేసిన సేవలు అనితరసాధ్యమని ఆమె అన్నారు.

# 26న రాష్ట్రపతి హైదరాబాద్ పర్యటన..

## ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్ష



హైదరాబాద్ :రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 26 నుంచి ఐదు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ వెల్లడించారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి రామప్ప, భద్రాచల ఆలయాలను సందర్శించనున్నారు. అలాగే హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల ఉన్నతాధికారులతో సోమేశ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్రపతి మార్గంలో రోడ్డు మరమ్మతులు, బారికేడింగ్ పనులు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్, కంటోన్మెంట్ బోర్డు సీఈవోలను సోమేష్ కుమార్ ఆదేశించారు. పోలీసు శాఖ విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కోరారు. రాష్ట్రపతి నిలయంలో ప్రొటోకాల్ ను అనుసరించి 24 గంటల పాటు విద్యుత్తు శాఖ, వైద్య బృందాలను నియమించాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు. దక్షిణాది విడిది కోసం ప్రతి ఏటా డిసెంబర్ చివర్లో రాష్ట్రపతి హైదరాబాద్ కు వస్తుంటారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారు. అయితే కరోనా కారణంగా గడిచిన రెండేళ్లలో దక్షిణాది విడిదికి రాష్ట్రపతి రాలేదు. రాష్ట్రపతి అయ్యాక ద్రౌపది ముర్ము హైదరాబాద్ కు రావడం ఇదే తొలిసారి కావడం విశేషం.



## గార్ల మండలంలో ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియకు నిరసన సెగ

మహబూబాబాద్ జిల్లా : గార్ల మండలంలో ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియకు నిరసన సెగ తగిలింది. గార్ల మండలం పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలంటూ మద్దివంచ గ్రామంలో ఎమ్మెల్యే హరిప్రియను గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో గ్రామస్తులకు, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో అక్కడ పరిస్థితి కాసేపు ఉద్రిక్తంగా మారింది. వెంటనే పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టి.. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఏ పార్టీ నుంచి మీరు గెలిచారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయాలంటూ చెబుతున్నారు' అంటూ గ్రామస్తులు ప్రశ్నించారు. ఎమ్మెల్యే హరిప్రియ కాన్వాయ్ కు అడ్డుగా ఉండి.. రోడ్డుపై బైఠాయించి.. నిరసన తెలిపారు.

# ఇకపై భద్రాచలం మూడు పంచాయతీలు



భద్రాచలం/సారపాక : నాలుగేండ్లుగా భద్రాచలం, సారపాక పంచాయతీలకు ఎన్నికలు జరగకపోవడంతో ప్రభుత్వం వాటిని మున్సిపాలిటీలుగా మార్చుతుందనే ఊహాగానాలు వినిపించాయి. వాటన్నింటికీ ఫుల్‌స్టాప్ పెడుతూ భద్రాచలం పంచాయతీని మూడు పంచాయతీలుగా, సారపాకను రెండు పంచాయతీలుగా ప్రకటిస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. భద్రాచలం పంచాయతీ పరిధిలో 70 వేల జనాభా ఉండగా 30వేల మందికి పైగా ఓటర్లు ఉన్నారు. సారపాక పంచాయతీ పరిధిలో 2011 జనాభా లెక్కల ప్రకారం 20,164 జనాభా ఉండగా.. ప్రస్తుతం ఆ సంఖ్య 30 వేలకు చేరుకున్నట్లు ఓ అంచనా. ఓటర్లు 21 వేల మందికి పైగా ఉంటారని సమాచారం.

భద్రాచలం మూడు పంచాయతీలు

నిన్నటి వరకు ఒకే పంచాయతీగా ఉన్న భద్రాచలం ప్రభుత్వ ఉత్తర్వులతో మూడు పంచాయతీలుగా మారింది. భద్రాచలం ప్రస్తుతం రెవెన్యూ డివిజన్ కేంద్రం. తాజా ఉత్తర్వులతో భద్రాచలం రెవెన్యూ విలేజ్‌లో భద్రాచలం, సీతారామనగర్, శాంతినగర్ పంచాయతీలుగా మారాయి. భద్రాచలం పంచాయతీ పరిధిలో 21 వార్డులు, సీతారాంనగర్ లో 17 వార్డులు, శాంతినగర్ పంచాయతీ పరిధిలో 17 వార్డులు ఉంటాయి.

సారపాక రెండు పంచాయతీలు..

పారిశ్రామిక వాడగా పేరు గాంచిన సారపాక ఇకపై సారపాక, ఐటీసీ పంచాయతీలుగా మారింది. సారపాక పంచాయతీ పరిధిలో 17 వార్డులు, ఐటీసీ పంచాయతీలో 15 వార్డులతో ఏర్పాటు కానున్నది. సారపాక మున్సిపాలిటీ అవుతుందని భావించిన తరుణంలో ఇటీవల ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పంచాయతీ అవుతుందని ప్రకటించారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో భద్రాచలం, సారపాక మున్సిపాలిటీ అంశానికి తెరపడినట్లయింది.


పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)

(A Unit of JAC Regn. No. 1047 of 2016)

Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004

https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా!

జై భీమ్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,పూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సఖ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5. డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.

ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.

అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

# ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

## సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా





ఆసిఫాబాద్ జిల్లా డీసెంబర్ 16 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గురువారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అల్లూరి లోకేష్, ముంజం శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయాలని ఆశ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని ప్రవహిస్తుందని అన్నారు. ఉన్న సమస్యలు పరిష్కరించకపోగా అదనంగా లెప్రసీ, కంటి వెలుగు లాంటి పనులు టెస్టులు చేపిస్తూ వ్యక్తి చాకలి చేయించుకుంటున్నారని అన్నారు. గతంలో చేసిన లెప్రసీ సర్వే, కంటి వెలుగు బకాయిలు ఇప్పటివరకు ఇవ్వలేదని, 16 నెలల పెండింగ్ కరోనా రిస్క్ అలవెన్స్ బకాయిలు ఇవ్వలేదని, వైద్యశాఖ సర్వే లేకుండా అనేక డిపార్ట్మెంట్ల సర్వేలు ఆశా కార్యకర్తలు నిర్వహిసు_న్నార న్నారు. వీటికి ఒక్క రూపాయి కూడా చెల్లించడం లేదని, ఎలక్షన్ డ్యూటీ, ఎగ్జామ్స్ డ్యూటీలు, ప్రతి పనికి ఆశా కార్యకర్తలను ముందుంచి సర్వేలు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తి చాకిరిని రద్దుచేసి ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, అదనపు పనికి అదనపు పారిపోషకం చెల్లించాల ని, కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ రాజేశంకు అందజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, స్వరూప, లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పిస్తానని గద్దినెక్కిన కేసీఆర్ ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను పట్టించు కోవడం లేదని, ఆడపడుచులను అవమానించినట్టుగా భావిస్తున్నా మని అన్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు నాయకులు చారి, యూనియన్ నాయకులు పంచశీల, వనిత, బద్రుబాయి, సునీత, జ్వతాబాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేశపట్నంలో జోరుగా పందుల స్వైర విహారం పట్టించుకోని అధికార యంత్రాంగం



శంకరపట్నం డిసెంబర్ 16 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశపట్నం గ్రామంలో పందుల స్వైర విహారం రోజురోజుకి పెరిగిపోతుంది. పంట పొలాల్లో తిరుగుతూ పంటలను నాశనం చేస్తున్నాయని వీటి వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడే విత్తుకున్న వరి నారుమడులలో పందులు గుంపులు గుంపులుగా తిరుగుతూ నాశనం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు పందుల పెంపకం దారులకు, గ్రామపంచాయతీ అధికారులకు, చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని వారు వాపోయారు. మండల కేంద్రమైనప్పటికీ అధికారులు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకుపోవడం నివారణ చర్యలు చేపట్టకపోవడాన్ని రైతులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. మండల తాసిల్దార్ ఇప్పటికైనా స్పందించి శాఖాపరమైన చర్యలు, సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేయాలని స్థానిక రైతాంగం కోరుతున్నారు.

## నకిలీ రెగ్యులేటర్లు విక్రయిస్తే కఠిన చర్యలు: జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 16, ప్రజాపాలన :గృహాలు, వ్యాపార అవసరాల నిమిత్తం వినియోగించే గ్యాస్ సిలిండర్లకు ఉపయోగించే రెగ్యులేటర్ల విషయంలో నకిలీ వాటిని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ ప్రాంతంలో నకిలీ రెగ్యులేటర్ల విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ రెగ్యులేటర్లు విక్రయిస్తున్నట్లుగా తమ దృష్టికి రాగా మార్కెట్రోడ్ ని డైమండ్ అప్లియన్సెస్లో తనిఖీలు చేపట్టగా హెచ్.పి.సి.ఎల్., ఐ.ఓ.సి.ఎల్., బి.పి.సి.ఎల్.కు సంబంధించిన నకిలీ రెగ్యులేటర్లు. విక్రయిస్తున్నట్లుగా నిర్ధారించడం జరిగిందని, షాపు యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు రెగ్యులేటర్లు కొనుగోలు సమయంలో అప్రమత్తంగా ఉండాలని, తక్కువ ధరకు వస్తున్నాయని నకిలీ వాటిని కొనుగోలు చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేయండి: టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిరాం



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 16 (ప్రజాపాలన, ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఈనెల 21వ తేదీన ఖమ్మం లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు పోల్కర్ సాయిరాం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా పోల్కర్ సాయిరాం మాట్లాడుతూ ఈనెల 21న తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం లో సర్దార్ పటేల్ కేడియం లో నిర్వహించడం జరుగుతుందని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి ప్రజలు అధిక సంఖ్యలో రావడానికి సిద్ధంగా ఉన్నారని, ఆసిఫాబాద్ జిల్లా నుండి ప్రజలు కార్యకర్తలు చంద్రబాబు మీటింగ్ కు రావాలని కోరారు. తెలంగాణ ప్రాంతమును అన్ని విధాల అభివృద్ధి చెందిన ఘనత టిడిపిదే అని అన్నారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించే బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ :జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 16 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. వసుధ స్వచ్ఛంద సంస్థ మరియు జిల్లా ఎస్పీ చొరవతో వసతి గృహంలోని విద్యార్థినిలకు చలి నుండి రక్షణ కోసం 100 దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) అచ్చేశ్వర్ రావు, టాక్స్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ప్రిన్సిపాల్ అబ్దుల్ కలీం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలి: జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 16, ప్రజాపాలన :విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదల, క్రమశిక్షణతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని హైటెక్ కాలనీలో గల మహాత్మా జ్యోతిభా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాలల్లో వంటశాల, స్టోర్ రూమ్, స్టాక్ రిజిస్టర్, విద్యార్థుల హాజరు శాతం, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాబోధన, ఆరోగ్యం, మెన విషయాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల ప్రిన్సిపలు సూచించారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ఎస్.ఎస్.సి. వార్షిక పరీక్షలకు సంబంధించి మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో 10వ తరగతి పునాది లాంటిదని, వార్షిక పరీక్షలలో అత్యున్నత స్థాయిలో ఉత్తీర్ణత సాధించడం ద్వారా ఉన్నత విద్యనభ్యసించడం సులభతరమవుతుందని తెలిపారు. అన్ని సబ్జెక్టులలో కార్యచరణ పాటిస్తూ ప్రణాళికబద్దంగా సిలబస్తో రివిజన్ కూడా పూర్తి చేసి పరీక్షలకు సన్నద్ధం కావాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఓ. పేరు శ్రీధర్, పాఠశాల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం బస్తా తూకం ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 16, ప్రజాపాలన : ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరిధాన్యం కొనుగోలు చేయడం కొరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ క్రమంలో ధాన్యం బస్తా తూకంలో తప్పనిసరిగా 41 కిలోల కాంటా ఉండాలని, జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం బస్తాల కాంటా ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తూకం విషయంలో ఖచ్చితంగా వ్యవహరించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తేమ, మాయిశ్చర్ నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులు, వరిధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్లో నమోదు చేసి కొనుగోలు సంబంధిత రశీదును రైతులకు అందించాలని, ఆయా రైతులకు ఖాతాలలో నగదు నమోదు చేసే చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం యోగేశ్వర్ రైస్ మిల్లును సందర్శించి మిల్లు యాజమాన్యంతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని, ఈ మేరకు జిల్లా పౌర సరఫరాల అధికారులు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైస్ మిల్లు యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తాం: నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ డైరెక్టర్ విపిన్ కుమార్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):నూతన ఆవిష్కరణలకు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ తరపున పూర్తిస్థాయిలో ప్రోత్సాహం ఉంటుందని ఫౌండేషన్ డైరెక్టర్ విపిన్ కుమార్ పేర్కొన్నారు. ఖైరతాబాద్ లోని విశ్వేశ్వరయ్య భవన్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇన్స్టిట్యూట్ ఫర్ అకాడమిక్ ఎక్సలెన్ (ఐఏఇ) సంస్థ ఆధ్వర్యంలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (ఐపీఆర్) ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టే ఆవిష్కరణలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఇప్పటికే రూపొందించిన ఉత్పాదనలను మరింత తక్కువ ఖర్చుతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసేలా రూపొందిస్తే ప్రాధాన్యత లభిస్తుందని చెప్పారు. భారతదేశం ఎన్నో ఆవిష్కరణలకు కేంద్ర బిందువు అని వాటిపై హక్కులు పొందకపోవడంతో ఎం.ఎన్.సి కంపెనీలు హక్కులు పొంది వ్యాపారం చేసుకుంటూ లాభాలు అర్ధిస్తున్నాయని తెలిపారు. ఆవిష్కరణలకు మూలం సమస్యలని వాటిని పరిష్కరించడమే ఆవిష్కరణల లక్ష్యమని అన్నారు. క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఆలోచిస్తే ఆవిష్కరణలకు బీజం పడుతుందని చెప్పారు. నూతన ఆవిష్కరణల కోసం తాపత్రయపడుతున్న విద్యార్థులకు జాతీయ స్థాయిలో నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సహకారం అందించడంతోపాటు రాష్ట్ర స్థాయిలోని ప్రాంతీయ కార్యాలయాలు సైతం సహకరిస్తాయని చెప్పారు. సందర్భంగా వివిధ కాలేజీల విద్యార్థుల రూపొందించిన నూతన ఆవిష్కరణలో ఆయన పరిశీలించారు. నూతన ఆలోచనలతో ముందుకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు.

## ఆప్త మిత్రుడు టీ..!

కొత్తవారిని పరిచయం చేసే మన ఆప్త మిత్రుడు టీ..!
బాధతో సతమతమౌతుంటే అమ్మ చేతి స్పర్శలా తాకి గుప్పెడంత గుండెకు ఉపశమనం కలిగించే ఆప్త మిత్రుడు టీ..!

మౌనంలోన దాగి ఉన్న మాటను బయటకు రప్పిస్తున్నది మన ఆప్త మిత్రుడు టీ..

నిండు పున్నమి వెన్నెల రేయిలో సన్నగ వీచే చల్లగాలి లో మరుగున పడిన జ్ఞాపకాల మడతలను గుర్తుకు తెస్తుంది మన ఆప్త మిత్రుడు టీ..!

బాధలో అయినా సరే ఆనందంలో అయినా సరే వెచ్చగా అధరాలను ముద్దాడి ఒంటరి కాదు నేను ఉన్నాను అని గుర్తు చేస్తుంది మన ఆప్త మిత్రుడు టీ..!

ప్రతి విద్యార్థి కనురెప్పల మాటున దాగిన నిద్రను దూరం చేసి చదువుల్లో సహకరిస్తున్నది మన ఆప్త మిత్రుడు టీ..!

సైనికులు కాశ్మీర కంబళి లేక చలికి ఉక్కిరిబిక్కిరై పోతుంటే ఆపద్బాంధవుడిలా నేను ఉన్నాను అంటూ వేడిని అందిస్తుంది మన ఆప్త మిత్రుడు టీ..!

పర్వతాల నుండి వీచే సాయంకాల మలయమారుతం ఆహ్లాదం కలిగిస్తూ సముద్రుడి తుంపర జల్లు వర్షంలో తడుస్తూ ఉంటే మనసు అనే ముత్యపు చిప్పలో దాగిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది మన ఆప్త మిత్రుడు టీ..!

**మంజుల పత్తిపాటి**
**ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.**
**యాదాద్రి భువనగిరి జిల్లా**

## నడ్డా.. ఇది పోరాటాల గడ్డ..: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

అప్పుల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ దేశాన్ని అప్పుల కుప్పగా మార్చింది బీజేపీనే. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు ఈ దేశంలో రూ. 56 వేల కోట్లు అప్పు ఉండే. ఇవాళ రూ. 1,35, 87, 893 కోట్లకు అప్పు చేరింది. 8 ఏండ్ల పాలనలో ఒక కోటి కోట్ల అప్పు చేసింద్రు. ఏడాదికి దాదాపు రూ. 12 లక్షల కోట్ల అప్పులు చేస్తున్నారు. నెలకు లక్ష కోట్ల అప్పు చేస్తున్నది బీజేపీ ప్రభుత్వం. మీరు అప్పుల గురించి మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది అని హరీశ్‌రావు అన్నారు.తెలంగాణ అద్భుతంగా పని చేస్తుంది. రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ జీఎస్‌డీపీ రూ. 4 లక్షల 51 వేల కోట్లు. ఈ ఎనిమిదేండ్లలో రూ. పదంకొండున్నర లక్షల కోట్లకు జీఎస్‌డీపీ చేరింది.

**హిమాచల్‌లో బొక్క బొర్లా పడ్డ నడ్డా.. తెలంగాణలో డైలాగులా కొట్టడమా..?**

తెలంగాణ ప్రభుత్వంపై అనుచితంగా మాట్లాడిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాపై మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సొంత రాష్ట్రమైన హిమాచల్ ప్రదేశ్‌లో బొక్క బొర్లా పడ్డా నీవు.. తెలంగాణకు వచ్చి పెద్ద డైలాగులు కొడుతున్నావు అని నడ్డాను ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు.నిన్నటి కరీంనగర్ సభలో ప్రజలకు పనికొచ్చే మాట మాట్లాడలేదు. సొల్లు పురాణం మాట్లాడిపోయిండు. మునుగోడులో ఓడిన తర్వాత కూడా జ్ఞానోదయం కాలేదు. ఇప్పటికైనా జ్ఞానోదయం తెచ్చుకోవాలి. నడ్డా పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని నమ్మే పరిస్థితిలో లేరు. ఫ్లోరోసిస్ రీసెర్చ్ సెంటర్, ఆస్పత్రి ఎప్పుడు నిర్మిస్తారు. మునుగోడులో వేసిన ఆ శిలాఫలకం మిమ్మల్ని వెక్కిరిస్తుంది. మేం అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17న అధికారంగా నిర్వహిస్తాం అని అంటున్నారు. ఆల్రెడీ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. స్క్రిప్టు రాసిచ్చిన వారు అది కూడా చెప్పలేదా? అప్‌డేట్ కావాలని నడ్డాకు సూచిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.కేంద్రం కంటే మేం చాలా ముందున్నాం. చాలా ఎత్తున ఉన్నాం. మా పథకాలు బాగా లేకుంటే మీరు ఎందుకు కాపీ కొడుతున్నారు. రైతుబంధు, మిషన్ భగీరథ, కాకతీయ, మూగజీవాల కోసం 1962, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపీ కొట్టలేదా? పథకాలు మావి పబ్లిసిటీ మీది. మీవి నకిలీ పథకాలు. చెప్పేది ఎక్కువ.. చేసేది తక్కువ. బరితెగించి మాట్లాడే సంస్కృతి మానాలని కోరుతున్నాను.

## మండలంలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించిన డిఎల్పిఓ ప్రభాకర్ రావు



జన్నారం, డిసెంబర్ 16, ప్రజాపాలన: మండలములోని ధర్మారం, కలమడుగు గ్రామ పంచాయితిలను మంచిర్యాల జిల్లా విభాగ పంచాయతీ అధికారి డి ఎల్ పి ఓ ప్రభాకర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని ధర్మారం గ్రామ పంచాయితీ నందు తెలంగాణా క్రీడ ప్రాంగణము, నర్సరీ, పల్లె ప్రకృతి వనములను సందర్శించి పరిశీలించారు. అదేవిధంగా కలమడుగు గ్రామ పంచాయితీలోని సమస్త రికార్డులను తనిఖీ చేశారు. గ్రామపంచాయతీలోని తెలంగాణా క్రీడ ప్రాంగణము, నర్సరీ, పల్లె ప్రకృతి వనములను, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించగారని ఆదేశించడమైనది. ఈ కార్యక్రమంలో జన్నారం మండల ఎంపీ ఓ రమేష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం 21వేలు చెల్లించాలి



మంచిర్యాల టౌన్, డిసెంబర్ 16, ప్రజాపాలన: కనీస వేతనం రూ.21 వేలు చెల్లించాలని ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయం ముందు వంట వార్పులో భాగంగా బతుకమ్మ ఆట పాటల అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అన్ని సర్వేలు ఆశా వర్కర్లు లతో చేపిస్తు, సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కనీస వేతనం 21వేలు చెల్లించి, పలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పలు ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి సంకె రవి, సమ్మక్క, శోభ ఆశ జూనియర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయలక్ష్మి, లీలా జిల్లా ఉపాధ్యక్షురాలు, రాణి, కవిత భాగ్య జిల్లా కమిటీ సభ్యులు, సునీత, మమత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కతల సర్పంచ్ వడ్డె రాములు గృహ ప్రవేశం



వికారాబాద్ బ్యూరో 16 డిసెంబర్ ప్రజా పాలన : నవాబుపేట మండలం ఆర్కతల గ్రామ సర్పంచ్ వడ్డే రాములు గృహప్రవేశానికి శుక్రవారం పలువురు రాజకీయ ప్రతినిధులు హాజరయ్యారు. నూతన గృహప్రవేశం గ్రామ సర్పంచ్ వడ్డే రాములు, పుణ్య దంపతులు ప్రత్యేక పూజా కైంకర్యాలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రోచ్చారణతో వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నూతన గృహప్రవేశానికి నిర్వహించాల్సిన పూజా కార్యక్రమాలన్నింటినీ పూజారులు గ్రామ సర్పంచ్ పుణ్య దంపతులతో మంత్రోచ్చారణలు చేయిస్తూ నిర్వహించారు. అనంతరం అతిథులకు భోజన కార్యక్రమాలు పూర్తి చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ నాయకులు హితైషులు అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## టీఎస్ ఐపాస్ 959 యూనిట్లకు కమిటీ ఆమోదం: జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



వికారాబాద్ బ్యూరో 16 డిసెంబర్ ప్రజా పాలన : టీఎస్ ఐపాస్ ( తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు – ప్రాజెక్ట్ ల మంజూరు ప్రక్రియ ) క్రింద దరఖాస్తు చేసుకున్న 959 యూనిట్లకు కమిటీ ఆమోదించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్ లో జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1105 అనుమతులు క్లియరెన్స్ ల కోసం దరఖాస్తులు రాగా వివిధ కారణాలవల్ల 95 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. మహిళా లబ్ధిదారులకు 45 శాతం, పురుషులకు 35 శాతం సబ్సిడీ కల్పిస్తూ యూనిట్ లను మంజూరు చేసినట్లు తెలిపారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించెందుకు గాను యూనిట్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నలుగురు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 11,60,950 రూపాయల సబ్సిడీని మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఒక ఎస్సీ పారిశ్రామికవేత్తకు 1,92,600 మంజూరు కాగా ముగ్గురు ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 9,68,350 రూపాయల సబ్సిడీని మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. టీఎస్ ఐపాస్ కింద దరఖాస్తులు చేసుకొని యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వినయ్ కుమార్, వెహికిల్ ఇన్స్పెక్టర్ మేఘ గాంధీ , ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి బాబూమోజెస్, ఎల్ డి ఎం రాంబాబు, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కోటాజీ , భూగర్భ జల శాఖ అధికారి డాక్టర్ దీపా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మసీదు ఉర్సు ఉత్సవాలకు రూ 10 వేలు ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి



మేడిపల్లి, డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): చిలుకానగర్ డివిజన్ బొడ్రాయి సమీపంలో గల దర్గా అర్జత్ జిందా షా మదర్, హజ్రత్ సయ్యద్ బదువుద్దీన్ కుత్బుల్ మదర్ మసీదులో జరగనున్న 43వ ఉర్సు ఉత్సవాలకు హాజరుకావాలని మసీదు ప్రతినిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని చిలుకానగర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్ రెడ్డి చేతుల మీదుగా మసీదు ప్రతినిధులకు రూ10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్, వేముల సంతోష్ రెడ్డి, స్వీట్ హౌస్ రాజు, మాస శేఖర్, రత్నాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి





బోనకల్, డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం బోనకల్ మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ముష్టికుంట్ల గ్రామంలో జరిగిన గుడిద రాములు, బంధం హుస్సేన్ తనయులు మహేష్, అనిల్ కుమార్ ల వివాహ వేడుకకు హాజరై పెళ్లి కుమారులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను అందించారు. అనంతరం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన దారగాని నారాయణ తనయుడు వినయ్ వివాహ వేడుకకు హాజరై పట్టువస్త్రాలను కానుకగా అందజేశారు. అనంతరం మండల కేంద్రమైన బోనకల్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న గుడిమళ్ల వెంకయ్యను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట జిల్లా నాయకులు బొమ్మెర రామ్మూర్తి, డాక్టర్ కోటా రాంబాబు, సర్పంచులు తిరుమలరావు, భూక్య సైదానాయక్, చిలకా వెంకటేశ్వర్లు, నాయకులు ఉమ్మనేని కృష్ణ, కన్నెటి సురేష్, బండి వెంకటేశ్వర్లు, తోటకూర వెంకటేశ్వరరావు, పర్సగాని గోపి, కోయినేని ప్రదీప్, ఎస్.కె. చాంద్ పాషా, బోయినపల్లి మురళి, సాధినేని రాంబాబు, బంధం నాగేశ్వరరావు, బాలకృష్ణ, గాదె నరోత్తమరెడ్డి, ఊటుకూరి బాలకృష్ణ, చిట్టిమోతు శ్రీను, షేక్. పాషా, గుడిద వీరబాబు, మోదుగు కోటయ్య, వడ్డెబోయిన సతీష్, గాలి కృష్ణ, బోయినపల్లి వెంకటేశ్వర్లు, తన్నీరు పుల్లారావు, సాయి, పర్సగాని నాగరాజు, కొంకిమల్ల బాలు తదితరులు ఉన్నారు.

## భారత నాస్తిక సంఘం ఆధ్వర్యంలో స్వాభిమాన వివాహం



తిమ్మాపూర్ డిసెంబర్ 16 ప్రజాపాలన రిపోర్టర్ శంకరపట్నం:తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఇందిరానగర్ గ్రామంలో శుక్రవారం భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు బైరి నరేష్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ మేఘన ల స్వాభిమాన వివాహాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో బైరి నరేష్ మాట్లాడుతూ సమాజంలో కుల మత అంతరాలు తొలగిపోయి స్వాభిమానంతో ఇద్దరు వ్యక్తుల ఇష్ట ఇష్టాలతో వివాహాలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్వల రామచందర్, సంఖ్య సత్యనారాయణ, సోమిడి భార్గవ్, తదితరులు హాజరయ్యి శుభాకాంక్షలు తెలిపారు.

## శంకరపట్నంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన రాజ్యాధికార యాత్ర



శంకరపట్నం డిసెంబర్ 16 ప్రజాపాలన రిపోర్టర్: బిఎస్పి స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బహుజన రాజ్యాధికార యాత్ర 145వ రోజు శుక్రవారం శంకరపట్నం మండలంలోని పలు గ్రామాల్లో ఈ యాత్ర సాగింది. యాత్రలో భాగంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తాడికల్ గ్రామంలోని బుడగ జంగాల కాలనీలో సందర్శించి వారి సమస్యలు తెలుసుకుని వారి పిల్లలను వివిధ కారణాలతో పనులకు పంపించకుండా వారిని పాఠశాలలకు పంపించి ఉన్నత చదువులు చదివించి అభివృద్ధిలోకి తీసుకురావాలని వారికి సూచించారు చదువే అన్నింటికన్నా ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా వివరించారు. అనంతరం మక్త గ్రామంలో బి ఎస్ పి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేశవపట్నం గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కెసిఆర్ రైతుబంధు పేరుతో రైతులను మోసం చేస్తున్నారని పక్కనే ఉన్న గ్రామంలో వందల ఎకరాలు కలిగిన భూస్వాములకు లక్షల్లో రైతుబంధు వస్తుందని ఆ గ్రామంలోని మిగతా రైతులందరి కలిపిన అంత పెద్ద మొత్తంలో రైతుబంధు రాదని, రైతుబంధు ఉన్నత వర్గాలకు మేలు చేసేదిగా ఉందని చిన్న సన్నకారు రైతులకు కౌలు రైతులకు ఏమాత్రం లబ్ధి చేకూరడం లేదని ఆయన అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. అనంతరం శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా శిక్షను ప్రతి పాఠశాలలో అమలు పరచాలి: జిల్లా విద్యాధికారిణి జి రేణుకా దేవి





వికారాబాద్ బ్యూరో 16 డిసెంబర్ ప్రజా పాలన : యోగా శిక్షణను ప్రతి పాఠశాలలో అమలు పరచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి జి. రేణుకాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న యోగ శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో జిల్లా విద్యాధికారి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... యోగా శిక్షణను ప్రతి పాఠశాలలో ఐదు నిమిషాలు యోగ అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులందరికీ శిక్షణ ఇవ్వాలని తెలిపారు. యోగా ద్వారా విద్యార్థులలో శారీరిక మానసిక మనోధైర్యాన్ని కల్పించి వాళ్లు మంచి భావి భారత పౌరులుగా ఎదిగేవిధంగా ప్రోత్సహించాలని తెలిపారు. విద్యలో మంచిగా రాణించాలని, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులందరూ కూడా యోగ నేర్చుకొని రోజు సాధన చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అకాడమీక్ అధికారి జి. రవి మాట్లాడుతూ ఐదు రోజులు తీసుకున్న యోగ శిక్షణను పాఠశాలలో అమలుపరిచి విద్యార్థులకు నేర్పినప్పుడే ఈ శిక్షణ విజయవంతం అవుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ యోగాను సాధన చేసి పాఠశాలలలోని విద్యార్థులతో పాటు అందరు కూడా ఆరోగ్యంగా ఉండాలని కోరారు. శిక్షణను విజయవంతం చేయడంలో సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. యోగ సంస్థ డైరెక్టర్ అరుణ శిక్షణకు విచ్చేసి ప్రతి ఒక్క వ్యాయామ ఉపాధ్యాయుడికి ఉన్న సమస్యలను తెలుసుకొని వాటికి చిట్కాలను వివరించారు. ఆరోగ్య సమస్యలు ఎలా అధిగమించాలో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అరుణ యోగ శిక్షణ సంస్థ యోగ మాస్టర్లు అశోక్ , శివ, జిల్లాలోని వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ఉదయాస్తమాన పూజలు



మధిర రూరల్ డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి ప్రతిని) మధిర పట్టణంలోని అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో గురువారం జరిగిన ఉదయాస్తమాన పూజల్లో నంబూరి శ్రీహరి రేణుక దంపతులు పాల్గొన్నారు. స్వామివారి 15వ మండల పూజల్లో భాగంగా ఆలయంలో ఈ ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు, మాలధారులకు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నంబూరు శ్రీహరి మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆయన అన్నారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రతి ఒక్కరూ అన్నదానాలు చేయాలన్నారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలదారులకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి దేవిశెట్టి రంగారావు పుల్లారావు నాగభూషణం సుబ్బారావు రమేష్ గాంధీ శ్రీనివాస్ కాశి వంకరపాటి నాగేశ్వరావు బాబు మేడం వెంకటేశ్వర రావు మైనీడి జగన్మోహన్ రావు స్వామి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, గాంధీ స్వామి ఎంఆర్సి రావు స్వామి తదితరులు పాల్గొన్నారు.




ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 17, డిసెంబరు 2022

## మొరాకో చిన్న దేశం, పెద్ద సందేశం!


మహాశక్తిశాలిని ఒక బక్కవాడు మట్టి కరిపించడం ఎంత ఆసక్తిదాయకం! ఇటువంటి అనూహ్యాలే ప్రస్తుత ప్రపంచ కప్ సాకర్ టోర్నమెంట్లో సంభవిస్తున్నాయి. వర్తమాన ప్రపంచం గురించి, అవి, ఒక నిర్దిష్ట సత్యాన్నీ వెల్లడిస్తున్నాయి: ఫుట్బాల్ ప్రపంచం ఇప్పుడు ఒక 'సమతల జగత్తు'గా అవుతోంది. ఆటల్లో అత్యంత పోటీదాయక క్రీడ అయిన సాకర్లో ప్రతి ఒక్కరికీ విజయావకాశాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఖేలావనిలో ఇంతకంటే ఆశించదగిన మార్పు మరేముంటుంది?ఫుట్బాల్ ప్రపంచంలో మొరాకో ఇప్పుడు ఒక కొత్త సూపర్ పవర్. ఫిఫా కప్ సెమీఫైనల్స్కు చేరుకున్న ప్రప్రథమ ఆఫ్రికా దేశమది. ఒకనాడు తనను పాలించిన సామ్రాజ్యవాది ఫ్రాన్స్ను చిత్తుగా ఓడించిన మొరాకో, ఆటల అవనిలో ఆవిర్భవిస్తోన్న కొత్త వ్యవస్థకు ఒక ప్రతీక. ద్రవాధునికతలా ఉన్న ప్రపంచీకరణ తీరు తెన్నులతో ముడివడి ఉన్న శక్తులతో ప్రభవిస్తోన్న వినూత్న వ్యవస్థ అది. ఒక బడుగు దేశం, నిన్న మొన్నటిదాకా బానిసత్వంలో మగ్గిన జాతి ఇప్పుడు సాకర్ సమరాంగణంలో అగ్రగామి పోటీదారు స్థాయికి చేరింది. అవునా? అయితే ఇదేమీ కొత్త విశేషం కాదు సుమా! 2002లో దక్షిణ కొరియా ఆశ్చర్యకరంగా ఫిఫా కప్ సెమీ– ఫైనల్ కు చేరింది. ఎవరూ దృష్టి పెట్టని టర్కీ మూడో స్థానాన్ని సాధించుకున్నది. కామెరూన్, సెనెగల్, అల్జీరియా మొదలైన ఆఫ్రికన్ దేశాలు సైతం గతంలో ప్రపంచ అత్యుత్తమ సాకర్ టీమ్లను చిత్తుచేశాయి. ఇంచుమించు ఆరు దశాబ్దాలు వెనక్కి వెళితే ఉత్తర కొరియా మహాశక్తిమంతమైన ఇటాలియన్లను ఒట్టి చేతులతో ఇంటికి పంపించివేసింది. సందేహం లేదు, అవన్నీ గొప్ప విజయాలు. అయినా ఆ అసాధారణ సాఫల్యాలలో చాలా వాటిని నడమంత్రపు విజయాలుగానే చూశారు. ఎందుకని? అవి, ఫుట్బాల్ క్రీడ సంబంధిత వ్యవహారాలలో ఒక కొత్త మౌలిక మార్పునకు కారణమవ్వలేదు, దారితీయలేదు కనుక. కానీ, మొరాకో అపురూప విజయం భిన్నమైనది. ఫుట్బాల్ ప్రపంచంలో చోటుచేసుకుంటున్న సరికొత్త మార్పులను సూచిస్తున్న ఒక వ్యవస్థ ఆలంబనతో అది సంభవించింది. ఏమిటి మొరాకో విజయగాథ విలక్షణత? 26 మంది సభ్యులుగల మొరాకో సాకర్ టీమ్లో 14 మంది ఆ దేశానికి వెలుపల జన్మించిన వారే! వీరిలోనూ అత్యధికులు ఐరోపా, ఇంకా దానికి ఆవల ఉన్న పాశ్చాత్య దేశాలలో పెరుగుతోన్న వలసదారుల సమూహాల నుంచి వచ్చిన వారే!! ఖతార్లో ఫిఫా టోర్నమెంట్ ప్రారంభం కాకమునుపు, బహుశా, ప్రపంచవ్యాప్త విఖ్యాతుడుగా చెప్పదగ్గ ఏకైక మొరాకో ఫుట్బాల్ క్రీడాకారుడు హకీమ్ జియేష్ మాత్రమే. అతడు సైతం లండన్లోని చెల్సియా అనే బ్లూ చిప్ క్లబ్కు చెందినవాడే కావడం విశేషం. మరి ఇప్పుడో? కెనడాలో జన్మించిన గోల్కీపర్ యూనెస్ బౌనౌ, మాడ్రిడ్లో పుట్టిన అచ్రఫ్ హక్మీ, డచ్ గడ్డపై కన్ను తెరిచిన సొఫ్యానె బౌఫాల్ తమ తమ సొంత రీతుల్లో సాకర్ సూపర్ స్టార్లు అయ్యారు. మొరాకో జట్టు అనితర సాధ్యమైన ఆటతీరుకు వారు పరిపూర్ణ ప్రమాణాలు. ఆ ప్రతిభా సమన్విత క్రీడా విన్యాస అజేయ స్ఫూర్తికి వారు నిలువెత్తు నిదర్శనాలు.ఫుట్బాల్లో మొరాకో వలసదారు అమోఘ సాఫల్యం ఒక వాస్తవాన్ని ప్రకాశింపజేస్తోంది. మనుషుల మధ్య అనేకానేక అంతరాలను అధిగమించేందుకు రాజకీయాలు తరచు తర్జన భర్జనలు చేస్తాయి, ప్రయాస పడతాయి. అయితే రాజకీయాలు విఫలమైన విషయంలో ఆటలు సఫలమవుతున్నాయి. జాతుల మధ్య సమైక్యతకు అవరోధంగా ఉన్న హద్దులు అన్నిటినీ ఆటలు అధిగమిస్తున్నాయి. 'ఎల్లలోకము ఒక ఇల్లై' అనే లక్ష్యాన్ని సాధిస్తున్నాయి. ఒక్క ఐరోపాలోనే యాభై లక్షల మంది మొరాకో వలసదారులు ఉన్నట్టు ఒక అంచనా. ఆ భూఖండమంతటా రెండున్నర కోట్ల మందికి పైగా ఉన్న అరబ్ వలసదారులలో వారూ ఒక భాగం. ఇంతమంది భిన్న మతస్థులు తమ మధ్య జీవనయానం చేయడాన్ని యూరోపియన్లు అంగీకరించలేకున్నారు. కరడుగట్టిన మితవాద రాజకీయవేత్తలు ఆ అసంతృప్తుల మనోభావాలను ఆధారం చేసుకుని తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలు సాధించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అరబ్ ముస్లింలు, యూరోపియన్ ప్రధాన స్రవంతి మధ్య పరస్పర అనుమానాలు, విరోధ భావాన్ని సృష్టిస్తున్నారు. అరబ్ ముస్లిం వలసదారుల నుంచి యూరోపియన్ జాతుల అస్తిత్వానికి, భద్రతకు, సామాజిక సమైక్యతకు ఒక పెను ముప్పు వాటిల్ల నున్నదనే కథనం ఒకటి యూరోపియన్లను ప్రభావితం చేస్తోంది. తనువును పులకరింపజేసి, మనసులో భావోద్రేకం కలిగించే ఫుట్బాల్ క్రీడకు అటువంటి వికృత గతానుగతికాలను పట్టించుకునే స్వభావం, సమయం లేనే లేవు. ప్రతిభాపాటవాలు, సమా నావకాశాలకు ఒక రంగస్థలంగా తనకు తాను ఉపయోపడేందుకే సాకర్ ప్రాధాన్యమిస్తోంది. ఖతార్లో ఫిఫా టోర్నమెంట్లో ఆడుతున్న క్రీడాకారులలో 125 మంది ఏ దేశం తరఫున అయితే ఆడుతున్నారో ఆ దేశంలో పుట్టినవారు కాదు. ఐరోపా దేశాలు సైతం తమ క్రీడా జట్టులలో జాతిపరమైన వైవిధ్యం ప్రతిబింబించేందుకు ప్రాధాన్యమిచ్చాయి. స్విట్జర్లాండ్ టీమ్ కెప్టెన్ గ్రానిట్ ఝాకా అల్బేనియన్ సంతతివాడు. అదే జట్టు మిడ్ ఫీల్డర్ హెర్డాన్ షక్రి కూడా అల్బేనియన్ మూలాల నుంచి వచ్చిన వారే. ఇంకా పలువురు స్విస్ ఫుట్బాల్ ఆటగాళ్లు విదేశాలలో పుట్టినవారే. వివక్షలకు తావివ్వని కొత్త వలస విధానాలు వివిధ సమాజాలను ఎలా పునర్ నిర్వచిస్తున్నాయో ఆ జాతి వైవిధ్య క్రీడా బృందాలు సూచిస్తున్నాయి.2018లో ఫిఫా ప్రపంచ కప్పు గెలుచుకున్న ఫ్రెంచ్ టీమ్లో అత్యధికులు వలసదారులు లేదా వలసదారుల సంతానమే. 2022 జట్టు కూడా భిన్నమైనదేమీ కాదు. ఈ జట్టులోని పలువురు ఆఫ్రికన్ మూలాల నుంచి వచ్చినవారే. ప్రపంచ ప్రఖ్యాత ఫ్రెంచ్ సూపర్ స్టార్ ఎమ్ బప్పె తండ్రి కామెరూన్లో పుట్టినవాడు కాగా తల్లివి అల్జీరియన్ మూలాలు. 1966 ప్రపంచకప్పు గెలుచుకున్న ఇంగ్లాండ్ టీమ్లోని క్రీడాకారులు అందరూ శ్వేత జాతీయులే. 2022 ఇంగ్లాండ్ సాకర్ టీమ్ను చూడండి. ఎంత తేడా! బ్రెజిల్, అర్జెంటీనా ఫుట్బాల్ క్రీడాకారులు మాత్రమే ఇప్పటికీ చాలవరకు ఇంట పుట్టి, పెరిగిన వారుగా ఉన్నారు. మిగతా ప్రపంచమంతా ఫుట్బాల్ క్షేత్రంలో జాతీయ సరిహద్దులను చెరిపివేస్తోంది. ఈ పరిణామాలు అనివార్యంగా ఒక ప్రశ్నను పురిగొల్పుతున్నాయి: బహు సాంస్కృతిక విలువలు, వలస అస్తిత్వాలను ప్రోత్సహించడం ద్వారా ఫుట్బాల్ లబ్ధి పొందగలిగినప్పుడు మిగతా సమాజం ఎందుకు వెనుకబడివుంది? వలసదారులకు అనుకూలంగా అనుసరిస్తున్న స్వేచ్ఛాయుత సరిహద్దుల విధానాలను ఐరోపా దేశాలలోని మితవాద రాజకీయవేత్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.సరే, మన దేశంలో సైతం చాలా మంది స్థానిక, జాతీయ రాజకీయవేత్తలు సంకుచిత, ప్రాంతీయ ధోరణులను రెచ్చగొడుతున్నారు. రాష్ట్రాలు, సమాజాల మధ్య గోడలు కడుతున్నారు. ఉద్యోగావకాశాలు తక్కువగా ఉండి, పోటీ తీవ్రంగా ఉన్నప్పుడు 'భూమిపుత్రుల'కు ప్రాధాన్యమివ్వడం ఒక రాజకీయ, ఆర్థిక అనివార్యత కావచ్చు. అయితే దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నిపుణ కార్మికుల పట్ల ఉద్దేశపూర్వకంగా వివక్ష చూపడమనేది ఒక అన్లలంఘనీయ విశ్వాసంగా పరిణమించినప్పుడు 'భూమిపుత్రుల' విధానం మేలు చేస్తుందా? ఎన్నికల ప్రయోజనాలకు సమాజాన్ని విభజించే వినాశక శక్తిగా మాత్రమే అది పని చేస్తుంది. 2008లో ముంబైలో రాజ్ ఠాక్రే నేతృత్వంలోని మహారాష్ట్ర నవ నిర్మాణ్ సమితి కార్యకర్తలు యూపీ, బిహార్ నుంచి వలసవచ్చిన వారిపై ఎలా దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారో గుర్తు చేసుకోండి. కొన్ని సంవత్సరాల క్రితం బెంగళూరులో కన్నడ భాష మాట్లాడనందుకు ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులను ఎలా వేధించారో జ్ఞాపకమున్నదా? దేశంలోని వివిధ ప్రాంతాలలో కశ్మీరీలు ఎలా విద్వేషం, మతోన్మాదానికి బాధితులు అవుతున్నారో మీరు గమనించడం లేదా?

# పుణ్యభూమిలో అన్నమో రామచంద్రా!



స్వాతంత్ర్య భారతదేశంలో ఆకలితో అలమటించే అనాథలు ఉండేందుకు వీలులేదు. ఏ ఒక్కరూ ఖాళీ కడుపుతో ఉండకూడదు. ఉన్నారంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నట్టే. జాతీయ ఆహార భద్రత చట్టాన్ని తప్పనిసరిగా అమలు పరచాల్సిందేనని ఇటీవల సుప్రీంకోర్టు కేంద్రాన్ని హెచ్చరించింది. ఒక దేశప్రగతిలో ప్రజారోగ్యం ప్రధాన భూమిక పోషిస్తుంది. అందుకు సరైన పోషక విలువలు కలిగిన సంతులిత ఆహారం అత్యంత ప్రధానం. మన దేశంలో ఎంతమంది ప్రజలకు నాణ్యమైన పౌష్టికాహారం అందుతుంది అనేది ప్రశ్న.ప్రపంచ ఆకలి సూచీలో గత ఎనిమిదేళ్ళుగా భారతదేశ ర్యాంకు అధోపాతాళానికి పోతున్నది. వజ్రోత్సవాలు జరుపుకున్న స్వతంత్ర భారతదేశంలో ప్రజలకు 'అన్నవస్త్రాలు అడిగితే ఉన్న వస్త్రాలు పోయినట్లు' 2014లో ఆకలి సూచీలో 55వ స్థానంలో ఉన్న మన దేశం 2022లో 107వ స్థానానికి దిగజారడం విడ్డూరమే! అందునా దక్షిణాసియా దేశాలన్నింటిలోకెల్లా చివరి స్థానంలో నిలవడం దేశ దీనస్థితికి పరాకాష్ఠ. ఇటీవల తెలంగాణ ముఖమంత్రి కేసీఆర్ అన్నట్టు ఈ దేశంలో అపారమైన వనరులు ఉన్నాయి. 40కోట్ల ఎకరాల సాగు భూమికి 35వేల టీఎంసీల నీరు సరిపోగా, 35వేల టీఎంసీల నీరు సముద్రం పాలవుతున్నది. మనం మనకున్న ప్రకృతి, మానవ వనరులను సరిగ్గా ఉపయోగించుకోలేని దుస్థితిలో ఉన్నాం. అందుకే నేటికీ ఈ దేశంలో ఆకలి మంటలు రగులుతూనే ఉన్నాయి.ఇటీవల రష్యా, ఉక్రెయిన్ యుద్ధ సందర్భంగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు జో బైడన్తో మాట్లాడుతూ భారతదేశంలో మరో మూడేళ్ళకు సరిపడా ఆహార నిల్వలున్నాయి అన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ అనుమతిస్తే ప్రపంచ దేశాలకు సైతం ఆహార ధాన్యాలను ఎగుమతి చేస్తామని చెప్పారు. అంతర్జాతీయ సంబంధాల దృష్ట్యా ఇతర దేశాలు కష్టాల్లో ఉన్నప్పుడు సహాయం చేయడం మంచిదే. అదే సమయంలో రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రం ఆర్టికల్ 39(ఎ) ప్రకారం దేశంలోని పౌరులందరికీ తగిన జీవన సదుపాయాలు కల్పించాలి. దేశంలోని ప్రతి పౌరునికీ నాణ్యమైన ఆహారం అందించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. దేశంలో ఆహారానికి కొరత లేకపోయి ఉంటే, ఆకలి చావుల సంఖ్య శూన్యంగా ఉండాలి కదా! కానీ నేటికీ దేశంలో ఆకలి చావులు నమోదవుతూనే ఉన్నాయి.ఆకలితో చనిపోతున్న ప్రజలకు ఆహారం అందించడమే సంక్షేమ రాజ్య ప్రధాన బాధ్యత అని గతంలోనే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ వ్యాఖ్యానించారు. కానీ గత జూలైలో ఐక్యరాజ్యసమితి సంస్థలు యునిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్, ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చర్ డెవలప్ మెంట్ సంయుక్తంగా ప్రచురించిన 'స్టేట్ ఆఫ్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ఇన్ ద వరల్డ్ నివేదికలో 2019–21మధ్య భారతదేశంలో 56 కోట్ల మంది (40.6శాతం) మితమైన లేదా తీవ్రమైన ఆహార అభద్రతతో ఉన్నారు అని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఆహార అసురక్షిత జనాభాలో 37శాతం భారతీయులేనని తెలిపింది. పోనీ అధిక జనాభానే ఇందుకు ప్రధాన కారణం అనుకుందామంటే ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన చైనా ఆహార భద్రతలో ప్రపంచంలోనే అత్యున్నత స్థానంలో ఉంది.అయితే ఇక్కడ రెండు విషయాలను స్పష్టంగా అర్థం చేసుకోవాలి. ఒకటి అసలు ఆహారమే దొరకని స్థాయి, రెండోది తినే ఆహారంలో పోషకాహార విలువలు తక్కువ స్థాయిలో ఉండటం. 1960ల్లో మన దేశం తీవ్ర ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొన్నది. ఈ సమస్య పరిష్కారానికి ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ నేతృత్వంలో హరిత విప్లవం ప్రారంభమైంది. నూతన వంగడాలు అభివృద్ధి చెందాయి. దీంతో ఉత్పాదక సామర్థ్యం అమాంతంగా పెరిగింది. అయినప్పటికీ నేటికీ దేశంలో తినడానికి తిండిలేక, ఆకలిని తట్టుకోలేక నీళ్ళు తాగుతూ, పొత్తికడుపును మోకాళ్ళతో ఒత్తుకుంటూ అలమటిస్తున్న ప్రజలు కోకొల్లలు. దేశంలో ప్రతి రోజూ దాదాపు 19కోట్ల మంది ఆకలి కడుపుతో నిద్రిస్తున్నారని, ఏటా 3లక్షల మంది బాలలు పోషకాహార లోపానికి గురై మరణిస్తున్నారని, 2020 జాతీయ ఆరోగ్య నివేదిక తెలిపింది. ఒకవైపు ఉత్పత్తి, ఉత్పాదక సామర్థ్యం గణనీయంగా పెరిగిందని ప్రభుత్వాలు చెప్పుతున్నప్పటికీ, ఈ ఉత్పత్తిలో కీలకంగా వ్యవహరిస్తున్న నిరుపేదలు ఇంకా ఎందుకు బక్కచిక్కిపోతున్నారో, ఆకలి చావులు ఎందుకు పెరుగుతున్నాయో నేటికీ పసిగట్టలేకపోతున్నాం. పౌష్టికాహారం అంటేనే సగటు మానవునికి గుర్తొచ్చేది పాలు, గుడ్లు, మాంసం, పండ్లు. దేశంలో క్షీర విప్లవం తర్వాత పాడి పరిశ్రమ అద్భుత వృద్ధిని సాధించింది. పాల ఉత్పత్తిలో 2020 నాటికి భారతదేశం 19.84 కోట్ల టన్నులతో ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలిచింది. కోడిగుడ్ల ఉత్పత్తిలో రెండవ స్థానంలో, ఉద్యానవన పంటల ఉత్పత్తిలో రెండవ స్థానంలో, పౌల్ట్రీ కోళ్ల ఉత్పత్తిలో ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచింది. ఈ గణాంకాలు నిజమైతే ప్రపంచంలో పోషకాహార సూచీలో భారతదేశం అగ్రరాజ్యాల సరసన నిలబడాలి. కానీ పరిస్థితి అలా లేదు. మన దేశంలో నేటికీ ఇంతటి భారీ స్థాయిలో పోషకాహారలోప బాధితులు ఉండడానికి పేదరికమే ప్రధాన కారణం. ఆకాశాన్నంటుతున్న ధరలతో, కొనే తాహతు లేక, అల్పవేతన జీవులు, నిరుపేదలు పోషకాహార లోపానికి గురవుతున్నారు. ఇది వారి ఆయు ప్రమాణాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్నది. ఇవాళ దేశంలో ప్రతి ఇద్దరిలో ఒక మహిళ రక్తహీనతతో బాధపడుతున్నది. వారిలో అత్యధిక శాతం అట్టడుగు వర్గాలు, నిరుపేద వర్గాల స్త్రీలే! బాలబాలికల్లో, బాలింతల్లో పోషకాహార లోపాన్ని నివారించడానికి, మెరుగైన ఆహారం అందించడానికి 1976లో సమగ్ర బాలల అభివృద్ధి పథకం ప్రారంభించబడింది. కానీ నేటికీ పిల్లల ఆరోగ్య పరిస్థితులు పెద్దగా మెరుగుపడుతున్న దాఖలాలు కనిపించడం లేదు. చైల్డ్ వేస్టింగ్ రేట్ (పోషకాహార లోపంతో పిల్లల్లో ఎదుగుదల లోపించడంలో) 19.3శాతంతో మూడవ ప్రపంచ దేశాలను సైతం వెనక్కినెట్టి భారతదేశం మొదటి స్థానంలో నిలిచింది. ఎత్తుకు తగిన బరువు లేని పిల్లలలో అత్యంత వెనుకబడిన 23 దేశాలలో భారతదేశం సైతం ఉన్నది. పిల్లల్లో ఈ పోషకాహార లోపంతో బాధపడుతున్న వారిని మారుమూల ప్రాంతాలు, ఆదివాసి, గిరిజన గూడాల్లో, పారిశ్రామిక, నగర మురికివాడల్లో స్పష్టంగా చూడవచ్చు. పోషకాహార లోపాన్ని నియంత్రించాలి అంటే ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచడంతోపాటు, పోషక విలువలు కలిగిన ఆహార ఉత్పత్తినీ పెంచాలి. ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రిసెర్చ్–నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రిసోర్సెస్, న్యూఢిల్లీ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కేసి బన్సల్ దేశంలో ఎక్కువగా నూనె గింజలు, పప్పు ధాన్యాల ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియంత్రిత వ్యవసాయ విధానాన్ని ప్రకటించింది. దాని తాలూకు సమగ్ర దృక్పథాన్ని ప్రజలు సరిగా అర్థం చేసుకోలేకపోయారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మనందరికీ పోషకాహార లోపం తీరాలంటే అన్ని రకాల పంటల ఉత్పత్తి పెరగాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు దేశానికి నియంత్రిత సాగు అత్యంత అవశ్యకం.దేశంలో పరిస్థితి ఇలాగే కొనసాగితే 2025 నాటికి ఐక్యరాజ్యసమితి విధించిన ప్రపంచ పౌష్టిక ఆహార లక్ష్యాలను గాని, 2030 నాటికి రెండవ సుస్థిరాభివృద్ధి లక్ష్యమైన 'జీరో హంగర్'ను గానీ చేరుకోవడం భారతదేశానికి పెను సవాలే. ఇప్పటికైనా ప్రభుత్వాలు తేరుకొని వ్యవసాయం, ఆహార భద్రత, పౌష్టికాహార పంపిణీపై దృష్టి సారించాలి.

# మేధావులా, పంజరంలో చిలుకలా?



తెలంగాణ ఉద్యమకాలం నుండి ఇక్కడి మేధావులను ప్రజలు మరింత ఎక్కువ అభిమానిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అనేక ప్రజావ్యతిరేక చర్యలపై మేధావులు ప్రజలను చైతన్య పరిచారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో వాళ్ల పాత్ర కీలకమైనది. ప్రజల ఆకాంక్షలను వీరు వ్యక్తీకరిస్తారని, నిరంకుశ పాలకులను ఎదిరించడానికి ఎలాంటి త్యాగాలకైనా వెనుకాడరని నమ్మారు. వ్యక్తిగత ప్రయోజనాలు ఏనాడు ఆశించని అలాంటి మేధావులు చాలామంది తెలంగాణలో ఉండేవాళ్లు. ఇప్పుడు స్వరాష్ట్రంలో ఆ గొప్ప సంప్రదాయానికి భిన్నంగా కొందరు మేధావులు ప్రవర్తిస్తున్నారు. తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఒక సదస్సు జరిగింది. ఆ కార్యక్రమంలో పాల్గొన్న మేధావుల పట్ల తెలంగాణలో గౌరవం ఉంది. తెలంగాణ ఏర్పాటు అవసరాన్ని ప్రజలకు తెలియచెప్పే మేధో ఉద్యమానికి వాళ్లు నాయకత్వం వహించారు. రాష్ట్రం ఏర్పడితే ప్రజాస్వామ్యం, సమానత్వం, స్వేచ్ఛ ప్రజలకు అందుతాయని వాళ్లు అప్పట్లో హామీ ఇచ్చారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఈ మేధావులు ఉద్యమ ఆకాంక్షల సాధనకోసం ప్రజలతోనే ఉంటారని ఆశించిన వారికి ఎదురు దెబ్బ తగిలింది. రాష్ట్రం ఏర్పడగానే కొందరు మేధావులు కెసిఆర్ పంచన చేరారు, ఆశించిన పదవులను పొందారు, ఆ పదవుల కోసం తమను ఎంతో అభిమానించే ప్రజలను వంచించారు. నరేంద్రమోదీ ప్రభుత్వ పాలనను విమర్శిస్తూ ఆ సదస్సులో వీరు ఆహ్లాదకరమైన ప్రసంగాలు చేశారు. కెసిఆర్ పాలన గురించి ఏ ఒక్క మేధావీ ఒక్క మాటా మాట్లాడలేదు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, భావప్రకటన స్వేచ్ఛ వంటి లోతైన విషయాలను చర్చిస్తూ కేసిఆర్ మెప్పు కోసం పోటీపడిన వీరంతా అవే అంశాల పట్ల కెసిఆర్ ప్రభుత్వం ఎట్లా వ్యవహరిస్తున్నదనే సంగతిని ప్రస్తావించలేదు. రాష్ట్రం ఏర్పడిన వెంటనే కెసిఆర్ తన ప్రభుత్వంలో ఉద్యమద్రోహులను నింపుకొని ప్రజాస్వామ్యాన్ని హత్య చేసిన సంగతి వీళ్లకు గుర్తుకురాలేదు. ప్రజల నిరసన హక్కును కాలరాస్తూ ధర్నాచౌక్ను ఎత్తివేసినప్పుడు ఈ మేధావులు నోరు విప్పుతారని జనం ఆశించారు. తెలంగాణ పాట పాడిన విమలక్క ఆఫీసును కుట్రలతో మూసేయించి రోడ్డుపాలు చేసినప్పుడు, కోదండరాం సార్ను నిర్బంధించినప్పుడు వీరు చోద్యం చూశారు. నిరంతరం ప్రజల పక్షం వహించే మందకృష్ణను జైలులో పెడితే ఒక్క మాటా మాట్లాడకుండా, రాజ్యం నీడన నిలబడ్డారు. బూటకపు ఎన్కౌంటర్లు జరిగినప్పుడు, ఇసుక మాఫియాను కాపాడ్డానికి దళితులను పోలీసులు హింసించినప్పుడు, పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న ఆదివాసులను చెట్లకుకట్టి బాదినప్పుడు, అప్పుల ఊబిలో ఇరుక్కొని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పుడు, అభివృద్ధిపేరుతో అసైన్డ్ భూములను ప్రభుత్వం అన్యాయంగా లాక్కుంటున్నప్పుడు, అనేకమంది మేధావులను అరెస్టులు చేస్తూ, ప్రజాకళాకారులను ఇబ్బంది పెడుతున్నప్పుడు వీరు గొంతువిప్పలేదు. ఆర్టిసి ఉద్యోగులను ముప్పుతిప్పలు పెట్టి, ఆత్మహత్యలకు పురిగొల్పినప్పుడు, విఆర్ఓలను రోడ్డుపాలు చేసినప్పుడు వీళు ప్రేక్షకపాత్ర పోషించారు. ఇలాంటి అనేక సందర్భాలలో వీళ్ల న్యాయం మాట్లాడుతారని, కెసిఆర్ నిరంకుశత్వాన్ని నిలదీస్తారని ప్రజలు ఆశించినా, నిరాశే మిగిలింది. ఇవ్వాళ కెసిఆర్ పక్షాన వీరంతా కొత్త కార్యక్రమాన్ని తలకెత్తుకున్నారు. మోదీ ప్రభుత్వాన్ని విమర్శించడానికి దాశరథి పాటను రిఫరెన్సుగా తీసుకొని సుదీర్ఘ ప్రసంగం చేసినవారికి కాళోజీ మాటలు గుర్తుకు రాకపోవడం ఆశ్చర్యం. '...ప్రాంతంవాడే అన్యాయం చేస్తే పాతరేస్తాం' అన్న వాక్యం కెసిఆర్ పాలనకు వర్తించదా? కెసిఆర్ ఫార్మ్ హౌస్ పాలన, ఒక్కరోజైనా సెక్రెటేరియెట్కు రాకపోవడం రాజ్యాంగ విరుద్ధం కాదా? రాజ్యాంగాన్నే మార్చి కొత్త రాజ్యాంగం కావాలనడం దేనికి సంకేతం? ప్రగతిభవన్ పేరుతో 'గడీ రాజకీయం' తప్పు కాదా? ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేస్తూ, ఇతర పార్టీలలో గెలిచినవాళ్లను లొంగదీసుకొని తన పార్టీలో కలిపేసుకోవడం, మంత్రి పదవులు ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కాదా? ఇలాంటివి లెక్కలేనన్ని. కెసిఆర్ చేతిలో చిలుకలుగా మారిపోయిన ఈ మేధావులు తెలంగాణ జనం ఘోషను వినడం మానేసి, తెలంగాణ ప్రజాస్వామ్యానికి ఢిల్లీ వల్లనే అపాయం ఉందని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. కెసిఆర్ వల్లనే తెలంగాణ ప్రజాస్వామిక వాతావరణం ప్రమాదంలో పడ్డదని వీళ్లు చెప్పగలిగిన నాడే తెలంగాణ అమరుల కుటుంబాలు, ప్రజాసంఘాలు, ప్రజలు వీరిని మళ్లీ ఆదరిస్తరు, మేధావులుగా గౌరవిస్తారు. అప్పటిదాకా వీళ్ళు పంజరంలో చిలుకలే.

## వరిలో మొగి పురుగు నివారణకు ఎఫ్ఎంసీ ఫెర్టెరా



కల్లూరు, డిసెంబర్ 16 (ప్రజాపాలన న్యూస్): వరిలో మొగిపురుగు నివారణకు ఎఫ్ఎంసీ ఫెర్టెర ఎకరానికి 4 కిలోల మోతాదులో చల్లుకోవాలి అని ఎఫ్ఎంసీ మార్కెటింగ్ మేనేజర్ ప్రసన్న కుమార్ తెలిపారు. శుక్రవారం బోడుమల్లె గ్రామంలో జరిగిన రైతు సదస్సులో పాల్గొన్న 180 మంది రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వరి నాటిన తర్వాత ఎఫ్ఎంసీ జినట్రా ఎకరానికి 250 మోతాదులో చల్లుకోవడం లేదా పిచికారి చేసుకోవడం ద్వారా జింక్ లోప నివారణకు, మంచి ఎదుగుదలకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఎఫ్ఎంసీ ప్రతినిధులు, డీలర్లు పాల్గొన్నారు.

## బానోత్ ప్రసాద్ భౌతిక దేహానికి నివాళులర్పించిన బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత



బూర్గంపాడు (ప్రజా పాలన.) బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర లో జరిగిన రోడ్డు ప్రమాదంలో పినపాక పట్టినగర్ వార్డు నెంబర్ బానోత్ మోనికా భర్త బానోతు ప్రసాద్ (31) మరణించారు .ఈ విషయం తెలిసి వారి ఇంటికి వెళ్లి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత . వారితో పాటు స్థానిక సర్పంచ్ బానోత్ పరమేశ్వరి మాజీ ఎంపీటీసీ తోటమళ్ళ సరిత , వార్డు నెంబర్ స్వాతి, వార్డు నెంబర్ రాము, మండల సేల్ హలవత్ శ్రీను, మండల సేల్ కొట్టె ప్రభాకర్, గ్రామ అధ్యక్షులు కొట్టె నాగేశ్వరావు, తదితర పార్టీ నాయకులు నివాళులు అర్పించారు..

## ఆధ్యాత్మిక సేవే మానవ మనుగడకు ప్రతీక



వికారాబాద్ బ్యూరో 16 డిసెంబర్ ప్రజా పాలన : ఆధ్యాత్మిక సేవతోనే మానవ మనుగడ వర్ధిల్లుతుందని నవాబుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ అన్నారు. శుక్రవారం నవాబుపేట మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో ఊరడమ్మ విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ మాట్లాడుతూ ఎక్కడైతే ఆధ్యాత్మికంగా భక్తి ప్రపత్తులతో పూజా కైంకర్యాలు నిర్వహిస్తారో అక్కడ పాడి పంటలు సమృద్ధిగా వృద్ధి చెందుతాయని అన్నారు. జీవరాశులకు చీడపీడల నుండి గ్రామ దేవతలు రక్షిస్తారని ప్రజల ప్రగాఢ విశ్వాసం అని స్పష్టం చేశారు. నేటి యువత ఆధ్యాత్మిక విషయాల వైపు దృష్టి సాధించాలని హితవు పలికారు. మనిషి పుట్టుకకు సార్ధకత ఏర్పడాలంటే సత్ప్రవర్తన, సద్భావన, ఆధ్యాత్మిక చింతన అంశాలు తోడ్పడతాయని వివరించారు. సన్మార్గమే మానవ మనుగడకు పునాదిరాయిలా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దైవచింతన చేయని నాడు మనిషి పుట్టుకకు అర్థం ఉండదని చెప్పారు. ఏదైనా ఒక కార్యం చేపట్టాలంటే అది విజయవంతమగుటకు దైవ ప్రార్థన చేసి ప్రారంభిస్తామని గుర్తు చేశారు.

## ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి కార్పొరేటర్



మేడిపల్లి, డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఒకవైపు భారీగా నిధులను రాపడుతూ మరోవైపు కాలనీలో అభివృద్ధి పనులను చేపడుతూ సమస్యలను పరిశీలిస్తున్నామని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే రూ. 2.40 కోట్ల సీఆర్ఎంపీ నిధులతో న్యూ శాంతినగర్ హనుమాన్ ఆలయం నుండి సరస్వతి కాలనీ వరకు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సాయిబాబా కాలనీలో రూ. 59.80 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి,కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఇప్పటికే కాలనీలో 18 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, స్వీట్ హౌస్ రాజు, నాయాబ్ వెంకట్ రావు ,గుర్రాల వెంకటేశ్వర్ రెడ్డి , వేముల వెంకట్ రెడ్డి, పంగ మహేందర్ రెడ్డి, శ్రీకాంత్, గౌరిగే ఐలేష్ ,బడే అంజయ్య, ,ప్రభాకర్ , సల్ల సందీప్ రెడ్డి, సాయి బాబా కాలనీ అధ్యక్షులు అంజి రెడ్డి ,దేవి రెడ్డి ,రత్నం ,సత్తి రెడ్డి ,రమాకాంత్ రెడ్డి , బిక్షపతి ,సురేష్ ,చంద్ర రెడ్డి ,రమణ రెడ్డి ,సుబ్బా రెడ్డి సువర్ణ ,ప్రేమలత ,కోమల ,మల్లేష్ , స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో బాలిక అదృశ్యమైన ఘటన విషాదాంతం



మేడ్చల్ జిల్లా (ప్రజాపాలన ప్రతినిధి): మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో బాలిక అదృశ్యమైన ఘటన విషాదాంతమైంది. గురువారం ఉదయం పాఠశాలకు వెళ్లి కనిపించకుండా పోయిన ఇందు అనే పదేళ్ల బాలిక. శుక్రవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆమె మృతదేహం దమ్మాయిగూడలోని అంబేద్కర్ నగర్ చెరువులో లభ్యమైంది. నాల్గవ తరగతి చదువుతున్న ఇందు గురువారం తప్పిపోయింది. డిసెంబర్ 15వ తేదీ ఉదయం ఇందు తండ్రి దమ్మాయిగూడలోని ప్రభుత్వ పాఠశాల వద్ద బాలికను వదిలిపెట్టి వెళ్లగా.. ఆ తర్వాత నుంచి పాప కన్పించలేదు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు ఇందు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేశారు. బాలిక రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నట్టు సీసీ కెమెరాల్లో రికార్డయింది. దీని ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేయగా.. ఎట్టకేలకు దమ్మాయిగూడ చెరువులో చిన్నారి మృతదేహం లభించింది. అయితే, బాలికను ఎవరైనా కిడ్నాప్ చేసి హత్య చేశారా? లేక ప్రమాదవశాత్తు బాలిక చెరువులో పడి మృతి చెందిందా? అనేది తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల పరిసరాలు, మిగితా చుట్టుపక్కల ప్రాంతాల్లో సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. బాలిక మృతితో ఆమె తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. దమ్మాయిగూడ చౌరస్తాలో బాలిక కుటుంబసభ్యులు, బంధువులు బైఠాయించి ఆందోళనలకు దిగారు. ప్రభుత్వ పాఠశాల సిబ్బంది, పోలీసుల తీరుపై నిరసన తెలిపారు. దీంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కాగా, బాలిక శరీరంపై గానీ, అంతర అవయవాలపైన గానీ గాయాలు లేవని, నీరు మింగడం వల్లే ఇందు మృతి చెందిందని పోస్టుమార్టం నివేదిక వెల్లడించింది. మరోవైపు, బాలిక మృతిపై స్పష్టమైన నివేదిక కావాలంటూ కుటుంబసభ్యులు, బంధువులు, స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అటుగా వచ్చిన పోలీసు వాహనంపైనా దాడి చేశారు. బాలిక మృతదేహంతో నిరసన చేపట్టారు. పోస్టుమార్టం రిపోర్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభోత్సవం చేసిన బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత



బూర్గంపాడు (ప్రజా పాలన.): ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని బూర్గంపాడు మండల కామిరెడ్డి శ్రీలత చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రత్యేక చొరవతో 9 మంది డాక్టర్లను నియమించారని హాస్పిటల్ అభివృద్ధికి 2.70 కోట్ల నిధులను కేటాయించనారు అని తెలిజేశారు. స్త్రీల కోసం ప్రత్యేకంగా గైనకాలజిస్ట్ డాక్టర్ ని వారానికి 2 రోజు లు సేవలు అందించేలాగా నియనించారాని తెలియజేసారు., అనారోగ్యం వున్నా ప్రజలు ఇబ్బందులు పడకుండా కావలిసిన అన్ని పరికరాలను సమాకూర్చారని తెలియజేసారు. హాస్పిటల్ కి పూర్వ వైభవం తేవటానికి సహాయాన్ని అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీ రేగా కాంతారావు కి మండల ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు., తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి కోట్లాది రూపాయల నిధులను కేటాయించి ప్రజల ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట వేస్తున్నదని అన్నారు, తెలంగాణను దేశంలోని అద్భుతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాల అన్నదే సీఎం కేసీఆర్ గారి సంకల్పమని అన్నారు, ఆరోగ్యవంతమైన తెలంగాణ లక్ష్యంగా సీఎం కేసీఆర్ గారు వైద్య రంగానికి అధిక నిధులు కేటాయిస్తూ ప్రాధాన్యత కల్పిస్తున్నారని ప్రాధాన్యత కల్పిస్తున్నారని గుర్తు చేశారు, నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిరిపురం స్వప్న మాజీ జడ్పీటీసీ భూపల్లి నరసింహారావు ,బూర్గంపాడు మండల బి ఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రమణ్యం, మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, ఉపదక్ష్యాడు బండారు లక్ష్మీనారాయణ, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు గంగపురి చంద్ర శేఖర్ బూర్గంపాడు టౌన్ యూత్ ప్రెసిడెంట్ కన్నెపల్లి సతీశ్, టౌన్ విభాగం అధ్యక్షుడు మంద ప్రసాద్, ఉపాధ్యక్షడు కుమ్మరిపల్లి నాగరాజు, టౌన్ ప్రచార కార్యదర్శి తోకల సతీశ్, వార్డు మెంబర్ షౌ కత్ అలి, మాజి ఎంపీటీసీ జక్కం సర్వేశ్వర రావు, మాజి జెడ్పీటీసీ బూపల్లి నరసింహారావు, బర్ల ప్రవీణ్, బొందయ, పున్నం, మోతీర్, తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మమ్మరంగా సేవా కార్యక్రమాలు



మధిర డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి మధిరలో పేదరిక నిర్మూలన కోసం మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ముమ్మరంగా సేవా కార్యక్రమాలు చేపట్టటం ఎంతో అభినందనీయమని ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు తెలిపారు. శుక్రవారం వందనపు లక్ష్మయ్య వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు మధిర సేవా సమితి జాయింట్ సెక్రెటరీ వందనపు శ్రీనివాసరావు రాణి దంపతుల ఆర్థిక సహకారంతో మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణ నందు నిరుపేద మహిళలకు దుప్పట్లు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు ఇరుకుళ్ల లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ మధిరలో మధిర సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదల సంక్షేమ కొరకు నిరంతరం సేవా దృక్పథంతో సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తండ్రి జ్ఞాపకార్థం నిరుపేద కుటుంబాలకు రగ్గులు అందజేసిన శ్రీనివాస రావు రాణి దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం కన్వీనర్, మధిర సేవాసమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, వైస్ ప్రెసిడెంట్ మిరియాల కాశీ విశ్వేశ్వరరావు గౌరవ సలహాదారు యర్రా లక్ష్మణరావు, ఇరుకుళ్ళ సురేష్, చల్లా సత్యనారాయణ, చేదే అర్జున్, కృష్ణ, చల్లా విక్రమ్ వందనపు శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ ను కలిసిన... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



ప్రజాపాలన ప్రతినిధి.: ఈరోజు ఢిల్లీలో బిఆర్ఎన్ పార్టీ అధ్యక్షుడు%డ% తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %డ% పినపాక శాసనసభ్యులు %డ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు మాట్లాడుతూతెలంగాణ గడ్డ మరో ప్రజాస్వామ్య చరిత్రకు శ్రీకారం చుట్టిందన్నారు, రాష్ట్ర రాజకీయాలలో బలమైన పార్టీగా ఇప్పటికే తనదైన ముద్ర వేసిన బిఆర్ఎస్ పార్టీ రాబోయే రోజులలో చరిత్రను తిరగరాస్తుంద అని అన్నారు, తెలంగాణలో అమలవుతున్న ప్రజా సంక్షేమ, ప్రగతి విధానాలు బిఆర్ఎస్ వేదికగా దేశం మొత్తానికి పరిచయం అవుతున్నారు, దేశంలో రాబోయే రోజులలో గుణాత్మక మార్పుకు బిఆర్ఎస్ పార్టీ నాంది పలుకుతుందఅన్నారు, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్ దేశంలో మార్పు కోసం జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారని అన్నారు, ఆనాడు ఎలాగైతే ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం విప్లమాత్మక పందా ను అనుసరించారు అలాగే దేశ హితం కోసం నూతన రాజకీయ వరవడిని సీఎం కేసీఆర్ గారు ప్రారంభిస్తున్నారన్నారు, దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో బిజెపి కాంగ్రెస్ కు పూర్తిస్థాయిలో మెజార్టీ సీట్లు వచ్చే అవకాశం లేదని సర్వేలు చెబుతున్నాయని, దేశవ్యాప్తంగా ఉన్న అనేక ప్రాంతీయ పార్టీలతో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీఎం కేసీఆర్ ఇప్పటికే చర్చలు జరిపారని అనేకమంది హేమా హేమీ నేతలు సీఎం కేసీఆర్ ఆలోచనతో ఏకీభవించారని కలిసి వచ్చేందుకు ఆసక్తి చెబుతున్నారని దేశంలో రాబోయే రోజుల్లో గురుణాత్మక మార్పుకు బిఆర్ఎస్ పార్టీ నాంది పలుకుతుంది ఆయన అన్నారు.

## సుశీల జూనియర్ కళాశాలలను సందర్శించిన జిల్లా డిఐఈఓ



మధిర డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) పట్టణంలోని సుశీల జూనియర్ కళాశాలను శుక్రవారం జిల్లా జూనియర్ కళాశాలల అధికారి (డిఐఈఓ) రవిబాబు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు 100 శాతం సిలబస్ పూర్తి చేసి ప్రాక్టికల్స్ నిర్వహించాలని, ఓకేషనల్ విద్యార్థులకు ఓజేటి నిర్వహించాలన్నారు. అదేవిధంగా కళాశాలలో కౌన్సెలర్లని ఏర్పాటు చేసి విద్యార్థులకు మనోధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏఓ హరినాద్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటమర్పల్లిలో మీతో నేను కార్యక్రమం: కోటమర్పల్లి సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య



వికారాబాద్ బ్యూరో 16 డిసెంబర్ ప్రజా పాలన : క్షేత్రస్థాయిలోని సమస్యలను వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పరిశీలించడానికి శనివారం రానున్నారని కోటమర్పల్లి సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కోటమరపల్లి సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య మాట్లాడుతూ మీతో నేను కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గ్రామ అంతర్గత సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునుటకు వస్తున్నారని అన్నారు. శనివారం ఉదయం 6.30 గంటలకు గ్రామంలో వీధి వీధి తిరిగి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుంటారని వివరించారు. పరోక్షంగా చెప్పే సమస్యల కంటే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకొనుటకు ఎమ్మెల్యే వస్తున్నారని స్పష్టం చేశారు. గ్రామంలో దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి కానీ ఎమ్మెల్యే దృష్టికి కానీ తీసుకొని రావాలని సూచించారు.

## పురగిరి క్షత్రియ పెరిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




జన్నారం, డిసెంబర్ 16, ప్రజాపాలన: పురగిరి క్షత్రియ పెరిక సంఘం మంచిర్యాల జిల్లా జన్నారం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లం లచ్చన్న, జిల్లా నాయకులు కాంద్రపు భూమన్న, మచ్చ శంకరయ్య, ముత్యం రాజన్న, కానుగంటి లక్ష్మణ్ వర్మ ఆధ్వర్యంలో శుక్రవారం జన్నారం మండల అధ్యక్షుడు వెంబడి సత్యం, ఉపాధ్యక్షుడు మ్హెటపలుకులు లక్ష్మీనారాయణ, బియ్యాల రాజన్న, ప్రధాన కార్యదర్శి బెడద గోపాల్, కార్యదర్శులు కాంద్రపు మల్లేష్, అచ్చె వెంకటి, ముత్యం సుధాకర్, ప్రచార కార్యదర్శి శ్రీధర్ల రమేష్, ఆర్థిక కార్యదర్శి మెండి సురేష్, సలహాదారులు పూదరి బాపన్న, సభ్యులు బుద్ధె శ్రీనివాస్ కంచుల రమేష్ లను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు అల్లం సురేష్, మండల నాయకులు బొలిశెట్టి భూమష్, పేరం మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బిల్లు చట్ట వ్యతిరేకమా.. కాదా..?: కేరళ గవర్నర్



తిరువనంతపురం: కేరళలో గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌కు, పినరయి విజయన్ ప్రభుత్వానికి మధ్య మొదలైన వివాదం చినికి చినికి గాలివానలా మారింది. ఆఖరికి గవర్నర్‌ను రాష్ట్ర యూనివర్సిటీల ఛాన్సెలర్ పదవి నుంచి తప్పించేందుకు వీలు కల్పించే చట్టం కోసం కేరళ ప్రభుత్వం అసెంబ్లీలో ఒక బిల్లును ప్రవేశపెట్టి, పాస్ చేసి రాష్ట్రపతి ఆమోదానికి పంపే వరకు వెళ్లింది. అయినా, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ మాత్రం తగ్గేదేలే అంటున్నారు. కేరళ ప్రభుత్వ తీరు హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు. వివాదంపై మీడియా అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా ఆయన.. తనను ఛాన్సెలర్ పదవి నుంచి తప్పించడం కోసం కేరళ సర్కారు అసెంబ్లీలో ఆమోదింపజేసుకున్న బిల్లు చట్ట వ్యతిరేకమైనదా.. కాదా..? అని ప్రశ్నించారు. ముందుగా ఆ బిల్లు తనకు వ్యతిరేకమైనదా.. కాదా.. అనే విషయం ముఖ్యం కాదని, అది చట్ట వ్యతిరేకమైనదో.. కాదో.. ఆలోచించాల్సిన అవసరం ఉందని కేరళ గవర్నర్ వ్యాఖ్యానించారు. ఇలాంటి బిల్లులు చెల్లుబాటు కావని, గవర్నర్‌కు రాజ్యాంగం ఎలాంటి అధికారాలను అయితే కట్టబెట్టిందో.. ఆ అధికారాల ప్రకారమే తాను నడుచుకుంటానని చెప్పారు.

# ఎల్లకొండలో ఊరడమ్మ విగ్రహం ప్రతిష్ఠాపన

**ఎల్లకొండ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి**





వికారాబాద్ బ్యూరో 16 డిసెంబర్ ప్రజా పాలన : గ్రామం సుభిక్షంగా పాడిపంటలతో సుఖ సంతోషాలతో జీవించేందుకు గ్రామ దేవతలను ఆరాధిస్తామని నవాబుపేట మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎల్లకొండ గ్రామ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం నవాబుపేట పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో ఊరడమ్మ విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ రావు గారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఊరడమ్మ ఆలయంలో ఊరడమ్మ విగ్రహమూర్తులను ప్రత్యేకంగా తయారు చేయించి పునః ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించామని తెలిపారు. విగ్రహమూర్తులను గుర్రపు బండి పై అందంగా అలంకరించి గ్రామ వీధుల గుండా ఊరేగించారు. డిజె సౌండ్ డప్పు వాయిద్యాలకు అనుకూలంగా యువకులు నృత్యంతో అలరించారు. వేద పండితులు ఊరడమ్మ విగ్రహం మూర్తులకు వేదం మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయనున్నామని స్పష్టం చేశారు. గ్రామ దేవతలను ప్రజలంతా భక్తి ప్రపత్తులతో కొలవడంతో సుఖశాంతులతో జీవిస్తారని ఆకాంక్షించారు. ప్రతి ఇంట ధాన్యాలతో సిరి సంపదలతో విలసిల్లేందుకు గ్రామ దేవతల ఆశీస్సులు లభిస్తాయని చెప్పారు. డిసెంబర్ 16 నుండి 20వ తేదీ వరకు రోజువారి భజన కార్యక్రమాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించనున్నామని వివరించారు. చివరి రోజు భోగిని శ్యామలాదేవి బోనం ఎత్తనున్నారని స్పష్టం చేశారు. బోనం ఊరేగింపు కు వెళ్లకుండా గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి చూసి తరించాలని కోరారు. చివరి రోజు కార్యక్రమానికి మహా ప్రసాదం ( అన్నదానం కార్యక్రమం ) నిర్వహించనున్నామని తెలిపారు.

# సొంత పనులకు వాడుతున్న పంచాయతీ ట్రాక్టర్



బోనకల్,డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిది: గ్రామీణ పల్లెలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్లు మంజూరు చేస్తే గ్రామ అభివృద్ధికి ట్రాక్టర్ ను వినియోగించకుండా ఫ్రీగా వస్తుందని రాయనపేట గ్రామంలోని ఓ రైతు గ్రామపంచాయతీ ట్యాంకర్ ను సొంత పనులకు వాడుకుంటున్నారు. ఏకంగా గ్రామపంచాయతీ ఇంజన్ను తొలగించి తన ఇంజన్ను తగిలించుకొని ట్యాంకర్ ద్వారా నీళ్లు పట్టుకుని వ్యవసాయ పనులకు దర్జాగా వాడుకుంటున్న సంఘటన మండల పరిధిలోని గురువారం వెలుగులోకి వచ్చింది. గ్రామ పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్ తోపాటు ట్యాంకర్ ను అందజేశారు. ప్రభుత్వం ట్రాక్టర్లను గ్రామపంచాయతీల పరిధి దాటి పోకుండా జిపిఆర్ఎస్ ను కూడా అమర్చడం జరిగింది. కానీ మండల పరిధిలోని రాయన్నపేట గ్రామంలో అధికారులు కనిపెట్టకుండా ఇంజన్ ను తొలగించి వేరొక ఇంజన్ తో ట్యాంకర్ ను గ్రామ సర్పంచ్ అండదండలతో పంచాయతీ గుమస్తా,పంచాయతీ కార్యదర్శి కలిసి ఏకంగా అదే గ్రామానికీ చెందిన ఓ రైతుకు వ్యవసాయ పనులకు ఏకంగా పంచాయతీ ట్యాంకర్ ను అప్పగించారు. ఇదే విషయమై రైతును వివరణ కోరగా రైతు ఘర్షణకు దిగుతూ పంచాయతీ ట్యాంకర్ ను మా ఇష్టం వచ్చినట్లు వంద రకాల పనులకు వాడతాం అంటూ అడిగిన వారితో వాదనకు దిగాడు. అధికారులు ఏం చేస్తారు అంటూ రైతు పంచాయతీ సిబ్బంది కలిసి బెదిరింపులకు పాల్పడుతున్నారు. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఒక ప్రైవేట్ ట్యాంకర్ ద్వారా నీళ్లను పెడితే 2000వేల రూపాయలు తీసుకుంటారు. కానీ పంచాయతీ ట్యాంకర్ ను గ్రామ ప్రజల కళ్లు కప్పి ఎవరికీ తెలియకుండా ప్రైవేట్ పనులకు ట్యాంకర్ ను వాడటం పట్ల గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఏమి తెలియనట్టుగా మౌనంగా ఉన్నారు. పంచాయతీ కార్యదర్శి విధులు పట్ల నిర్లక్షం పలు అనుమాలకు తావిస్తోంది. గత కొన్ని రోజులుగా గ్రామ సర్పంచ్ భర్త కిన్నెర పాపారావు,ఉప సర్పంచ్ రాధాకృష్ణ కనుసన్నల్లోనే ట్రాక్టర్ ను సొంత పనులకు వాడుకుంటున్నారు. ఈ పని గ్రామంలో గత కొన్ని నెలలుగా జరుగుతుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. పంచాయతీ వాహనాలను ప్రైవేట్ వ్యక్తులు సొంత పనులకు వాడుకోవటం పట్ల గ్రామ ప్రజలు బహిరంగానే చర్చించుకుంటున్నారు. ఇలా గ్రామ సర్పంచ్ అండదండలతో గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను వాడుకోవడం అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లేనని పలువురు మండిపడుతున్నారు. పంచాయతీ ట్యాంకర్ ను ప్రైవేట్ వ్యక్తులు వాడుకోవడంపై మండల ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి రాయనపేట గ్రామపంచాయతీ పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. ఈ విషయంపై పంచాయతీ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో అని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో ఎదురుచూస్తున్నారు.


## ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్యా.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీంపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |
| ఎల్.వెంకట్ | - | మందమర్రి | - | 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | - | కేతనపల్లి | - | 9701844456 |
| సాయిబాబు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9603149645 |
| ఎన్.బండయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| ఊదిరి మహేష్ | - | చౌటుప్పల్ | - | 9550941419 |
| జి.అర్జున్ | - | శంకరపట్నం | - | 7386777544 |
| ఎం.యాదయ్య | - | చేవేళ్ల నియోజకవర్గం | - | 8328236516 |
| ఎం.మురళీ | - | షాబాద్ | - | 9989770468 |


## డ్రాగన్ యుద్ధానికి కాలుదువ్వుతుంటే..

# మన సర్కార్ నిద్రలో జోగుతోంది: రాహుల్ గాంధీ




జైపూర్ : చైనా యుద్ధానికి సిద్ధమవుతున్నా మన ప్రభుత్వం దాన్ని అంగీకరించడం లేదని, వాస్తవాలను మోదీ సర్కార్ దాచేస్తోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. భారత్-చైనా సరిహద్దు వివాదం విషయంలో తలెత్తిన సందేహాలను కేంద్ర ప్రభుత్వం నివృత్తి చేయడం లేదని అన్నారు. లడఖ్, అరుణాచల్ వైపున యుద్ధానికి డ్రాగన్ సిద్ధమవుతుంటే భారత ప్రభుత్వం నిద్రపోతోందని రాహుల్ విరుచుకుపడ్డారు. చైనా నుంచి ఆక్రమణ ముప్పు స్పష్టంగా కనిపిస్తుంటే కేంద్ర ప్రభుత్వం దాన్ని దాచేందుకు ప్రయత్నిస్తోందని, కేంద్రం దాచాలన్నా ఇది దాగదని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర శుక్రవారంతో వందో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ కాషాయ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీ విద్వేష, విభజించి పాలించే అజెండాతో తాను విభేదిస్తానని అన్నారు. బీజేపీ అడ్డదారుల్లో ఎన్నికల్లో విజయాలు సాధించి, మెజారిటీని దక్కించుకుంటున్నదని తనకు తెలుసునన్నారు. వారంటే (బీజేపీ) ఏంటో వారికి స్పష్టంగా తెలుసని పేర్కొన్నారు. కాంగ్రెస్ మద్దతుదారులు పార్టీ వెన్నంటే ఉన్నారని చెప్పారు. బీజేపీ విజన్‌తో కాంగ్రెస్ దీటుగా పోటీ పడాలని, కాంగ్రెస్ తన స్వభావాన్ని నిలుపుకుంటూ ముందుకు సాగడం కీలకమని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

# జగిత్యాల పట్టణ ప్రజలకు కెసిఆర్ కానుక డబల్ బెడ్ రూమ్ ఇండ్లు: ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ అర్బన్ హౌసింగ్ కాలని కెసిఆర్ కాలని నుకపల్లి లో మోడల్ హౌస్ కాలని నీ సందర్శించి, అనంతరం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కు నీటి వసతి సౌకర్యాలను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ పరిశీలించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం లో ఎక్కడా లేని విధంగా 300 కోట్ల తో 4520 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరుగుతున్నదని అన్నారు. జగిత్యాల పట్టణం లో ఇల్లు లేని నిరుపేదలు, అర్హులైన ప్రతి ఒక్కరికీ డబల్ బెడ్ రూమ్ వస్తాయన్నారు. 7 కోట్ల తో డబల్ ఇండ్లకు నీటి సౌకర్యార్థం సంపు, పైప్ లైన్ వేయటం జరిగిందని అన్నారు. 10 కోట్ల తో సీసీ రోడ్లు నిర్మాణం, సెప్టిక్ ట్యాంక్, డ్రైనేజీ, కరెంట్, నీటి వసతుల కల్పన కోసం 25 కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. నిజమైన నిరుపేదలు ఆత్మ గౌరవంతో జీవించే విధంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జగిత్యాల పట్టణ ప్రజలకు కెసిఆర్ కానుక డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు కత్రోజ్ గిరి, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, ఈఈ రహమాన్, డిఈ మిలింద్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# షర్మిల పర్యటనకు తరలి వెళ్లిన వైయస్సార్ టిపి నాయకులు



మధిర డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) ఖమ్మం పట్టణంలోని కరుణగిరిలో శుక్రవారం వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దెల ప్రసాద రావు నాయకత్వంలో నియోజకవర్గంలోని ఎర్రుపాలెం, మధిర, బోనకల్లు, చింతకాని, ముదిగొండ మండల అధ్యక్షులు వేమిరెడ్డి మల్లారెడ్డి ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి షేక్ మౌలానా వాకా వీరారెడ్డి సామినేని రవి ఆధ్వర్యంలో పలువురు వైయస్సార్ టిపి నాయకులు వివిధ వాహనాల్లో తరలి వెళ్లారు. అనంతరం వైఎస్ఆర్ టిపి రాష్ట్ర పరిశీలకులు తాటి సతీష్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గడిపల్లి కవిత రాష్ట్ర నాయకులు శీలం చెన్నారెడ్డిని కలిసి మధిర నియోజకవర్గంలో వైఎస్ఆర్ టిపి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను గురించి వివరించారు. వైఎస్ షర్మిల సభకు తరలి వెళ్లిన వారిలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మస్తాన్ పాషా పార్టీ ముఖ్య నాయకులు పిల్లి పుల్లయ్య, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రామారావు, అతావుల్లా, తదితరులు ఉన్నారు.

# ధర్మశాస్త్ర అయ్యప్ప పడి పూజ కార్యక్రమం

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి వికారాబాద్ జిల్లా జడ్పిటిసి చైర్మన్ కుమారుడు రెడ్డి ఆధ్వర్యంలో ధర్మశాస్త్ర అయ్యప్ప ఒడి పూజ కార్యక్రమం ఆదివారం రోజు 18వ తేదీన జరుగుతుందని వారు ఆహ్వానం నియోజకవర్గ ప్రజలందరికీ పంపించారు .తాండూరు పట్టణంలోని అయ్యప్ప న గర్ లో గల అయ్యప్ప మందిరంలో వొడిపూజ కార్యక్రమం 18వ తేదీన ఉ ంటుందని ప్రజాప్రతినిధుల్లో సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 18వ తేదీ ఆదివారం ఉదయం పదిగంటల ఐదు నిమిషాలకు ఓడిపూజ కార్యక్రమం ప్రారంభమవుతుందని వారు తెలిపారు.

# జాబ్ చార్ట్ ప్రకారమే విధులు నిర్వర్తిస్తాం: చేవెళ్ల వీఆర్ఏ జేఏసీ నాయకులు



చేవెళ్ల,డిసెంబర్16 (ప్రజాపాలన):జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహిస్తామని జాబ్ చార్ట్ ప్రకారంగా కాకుండా అధికారులు వివిధ రకాలైన పనులను బలవంతంగా వీఆర్ఏలచే చేయిస్తున్నందుకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏ జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం చేవెళ్ల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్ల వీఆర్ఏ జేఏసీ నాయకులు మాట్లాడుతూ... కామారెడ్డి జిల్లాలో విఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న నరేందర్ పై అధికారుల ఒత్తిడి వలన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జాబ్ చాటుకు విరుద్ధంగా పనులు చేసి ఇంటికి తిరిగి వెళ్లే సందర్భంలో ప్రమాదానికి గురై మరణించడం జరిగిందని దీనికి కారుకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పై అధికారులు వీఆర్ఏలకు సంబంధించిన పనులు మాత్రమే చెప్పాలని లేనిపక్షంలో ఇలాంటి ప్రమాదకర ఘటనలే జరుగుతాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 23 వేల మంది వీఆర్ఏలు అన్ని ఎమ్మార్వో కార్యాలయాల ముందు విధులు బహిష్కరించి నిరసన తెలియజేస్తున్నారని తెలిపారు. చేవెళ్ల ఎమ్మార్వో వీఆర్ఏలు బలవంతపు పనులు చేయించవద్దని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్లలోని ఎమ్మార్వో కార్యాలయంలో పనిచేస్తున్న శంకర్,సురేందర్, వెంకటయ్య,బషీర్,అంజి,నర్సింలు,భాగ్య, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆర్‌డిఓ కార్యాలయం ముట్టడి విజయవంతం



చేవెళ్ల డిసెంబర్16, (ప్రజాపాలన): రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చేవెళ్ల మండల కేంద్రం లోని ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించి ఆర్ డి ఓ వేణుమాధవ్ గారికి విద్యారంగా సమస్యలు, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్, అదేవిధంగా పెంచిన ఇంజనీరింగ్ 'లా' కళాశాలల ఫీజులను కూడా రద్దు చేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కార్యదర్శులుశ్రీనివాస్ రాజేష్ కొజ్జంకి జైపాల్లు పి డి స్ యూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించి వినతి పత్రం అందచేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని వెంటనే ప్రారంభించాలని, సంక్షేమ హాస్టల్ లో విద్యార్థుల సంఖ్యా కనుగుణంగా మెస్ చార్జీలను పెంచలన్నారు.గురుకుల హాస్టల్ లోని మౌలిక వసతులను కల్పించాలని, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి, ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించి, తదితర విద్యారంగ సమస్యలను పరిష్కరించలని కోరారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కార్యదర్శి శ్రీనివాస్, రాజేష్, మరియు పి డి ఎస్ యు చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు కొజ్జంకి జైపాల్,, ఉపాధ్యక్షుడు సురేష్, రమాకాంత్,వేణు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సిద్ధినేనిగూడెం పాఠశాలను తనిఖీ చేసిన కమల్ రాజు



మధిర రూరల్ డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) మండలంలోని సిద్ధినేనిగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు శుక్రవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం తరగతి గదుల్లో తిరుగుతూ విద్యార్థులతో మాట్లాడి విద్యాబోధనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిచారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు తరగతి గదులు సరిపోవటం లేదని, అదనపు తరగతి గదులు కావాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఆయన అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం నిధుల మంజూరు కు హామీ ఇచ్చారు. విద్యార్థులను ఉపాధ్యాయులు ఉన్నత స్థాయికి చేరేలా తీర్చిదిద్దలాని చదువులో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు చిత్తారు నాగేశ్వరావు, రంగిశెట్టి కోటేశ్వరావు సొసైటీ అధ్యక్షులు కటికల సీతారామి రెడ్డి సర్పంచ్ వేమిరెడ్డి పెద్దనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## హరితహారంలో నాటిన హానికారక మొక్కలను తొలగించాలి



జన్నారం, డిసెంబర్ 16, ప్రజాపాలన: హరితహారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని, పలు గ్రామంల్లోని వీధుల్లో రోడ్డుకు ఇరువైపులా నాటినటువంటి కొనోకార్పస్ హానికరమైన మొక్కలను తొలగించాలని తెలుగుదేశం పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఎంపీడీవో అరుణా రాణి కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కోనోకార్పస్ మొక్కలను నిషేధిస్తూ రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా ఇప్పటివరకు వాటిని నిషేధించకపోగా, ఇక విడివిడిగా మొక్కలు నాటారని పేర్కొన్నారు. కోనోకార్పస్ మొక్కల నుండి వీచే గాలిలో కలిసిపోయి ప్రజల ఊపిరితిత్తుల్లోకి చేరి శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. కరోనా సోకి కోలుకున్న వారికి మరింత ప్రానంతకంగా ఈ కోనోకార్పస్ మొక్కలు ఉంటున్నాయాన్నారు. విదేశాల్లో, సముద్ర తీర ప్రాంతాల్లో ఉండే కొనోకార్పస్ మొక్కలు, తెలంగాణలో విపరీతంగా విస్తరించి ఉన్నాయన్నారు. ఆ హానికరమైన కొనోకార్పస్ మొక్కల వలన ప్రజలు అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా ఆ మొక్కలను తొలగించే ఆస్థానంలో మంచి మొక్కలు నాటాలని, ప్రజలకు ఆక్సిజన్ అందించే మొక్కలను నాటాలని, వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సీఎం కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్న బీఆర్ఎస్ నాయకులు పప్పుల అంజిరెడ్డి



మేడిపల్లి, డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు మంత్రి చామకూర మల్లారెడ్డి ఆదేశాలను అనుసరిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో బీఅర్ఎస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ వేడుకల్లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి పాల్గొన్నారు. నూతన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కలిసి ధన్యవాదాలు తెలిపి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

## ఐక్య కార్యాచరణతోనే బీసీల హక్కులు సాధించుకోవాలి: ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య



జన్నారం, డిసెంబర్ 16, ప్రజాపాలన: బిసి కులస్తులు ఐక్యకర్యచరణ తోనే తమ హక్కులు సాధించుకోవాలని, బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీసీ బందు ప్రవేశపెట్టి ఒక్కో బీసీ కుటుంబానికి 10 లక్షలు వర్తింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ బందు పథకం గురించి బీసీలు ఉద్యమించగా, ముఖ్యమంత్రి కేసీఆర్ 2022 సంవత్సరం నుండి బీసీ బందు పథకం ప్రవేశపెడతామని మరచిపోయారని, బీసీ బందు పథకం విషయమై ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానాన్ని, వెంటనే అమలు చేయాలని, వారు డిమాండ్ చేశారు. 12 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన బీసీ కులాలకు న్యాయం జరగడం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కులాల వారికి అన్యాయం చేస్తున్నారని ఆయన వాపోయారు. దేశ జనాభాలో 50 శాతం పైగా బీసీ జనాభా ఉన్నప్పటికీ ఆర్థికంగా రాజకీయంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారని, ఆయన గుర్తు చేశారు. బీసీ వ్యతిరేక చర్యలు మానుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరిస్తుమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బీసీ సంఘం ఉద్యమ పోరాట సమితి కో కన్వీనర్ కోడూరు చంద్రయ్య, బీసీ సంఘం ఉద్యమ పోరాట సమితి మంచిర్యాల జిల్లా సభ్యుడు శాఖపూర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మూడోవ మహాసభలు జయప్రదం చేయండి: వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దయ్యాల గణేష్



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 16ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో వాల్పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఉద్యమాల కిల్లా ఖమ్మం జిల్లా పట్టణ కేంద్రంలో ఈనెల 29 30 31 తేదీలలో జరుగుతున్నాయి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు 29వ తేదీన జరిగే భారీ బహిరంగ సభలో కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ పాల్గొని ప్రసంగిస్తారు, ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలని 600 రూపాయలు కూలి ఇవ్వాలని ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని పేదలు తరతరాలుగా సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మికులకు తిండి బట్ట విద్య వైద్యం సాగుభూమి కనీస వేతనం లాంటి కనీస సౌకర్యాలు కూడా అందడం లేదు కాబట్టి ఈ సమస్యలన్నింటిపైన వ్యవసాయ కార్మికుల స్థితిగతుల పైన చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తారు కాబట్టి ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని గ్రామాల నుండి వ్యవసాయ కార్మికులు ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు రావాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కాకి రమేష్ , సహాయ కార్యదర్శి పంది జంగయ్య, ఏ. సరిత , టి యాదగిరి టి పాల్గొన్నారు,

## భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ ను సూపర్ ఫాస్ట్ రైలుగా నడిపించాలి



బెల్లంపల్లి డిసెంబర్ 14 ప్రజా పాలన ప్రతినిధి: సికింద్రాబాద్ నుండి సిర్పూర్ కాగజ్నగర్ వరకు నడుస్తున్న భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ రైలు ను సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ గా నడిపించాలని బెల్లంపల్లి మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కు పంపిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం పత్రికల వారితో మాట్లాడారు, భాగ్యనగర్ రైలు ను సిర్పూర్ కాగజనగర్ నుంచి నాలుగు గంటలకు బదులుగా 5గంటలకు బయలుదేరి సికింద్రాబాద్ కీ 10గంటలకు వెళ్లేలా సూపర్ ఫాస్ట్ గా నడపాలని కోరారు, కోవిడ్ వల్ల స్టాపింగ్ తీసేసిన దక్షిన్, నాగపూర్, ఏపీ సంపర్క్ క్రాంతి, గ్రాండ్ ట్రంక్ సూపర్ ఫాస్ట్ రైల్ల స్టాపింగ్ ను, యధా విధిగా స్థాపింగ్స్ ఇస్తూ , నవజీవన్, కేరళ,రైళ్లు ఆగేలా, బెల్లంపల్లి నుండి తిరుపతికి ప్రత్యేక రైలును మంజూరు చేయాలని, ఉత్తర జిల్లాలైన కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, భూపాలపల్లి, జగిత్యాల జిల్లాలలోని ప్రజల కోసం సిర్పూర్ కాగజ్నగర్ నుంచి ప్రతి రోజు వయా కాచిగూడ మీదుగా రైలు నడపాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ , మేడ్చెల్ -మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి, మరియు సికింద్రాబాద్ నుంచి ఎంపి కేంద్ర మంత్రి గా కొనసాగుతున్న కిషన్ రెడ్డీ లు పార్లమెంట్ సమావేశాల్లో బెల్లంపల్లి రైలు సమస్యల పై స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రత్యేక రాష్ట్రంలో పెన్షనర్లకు ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల, డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచిన పెన్షనర్లకు, సీనియర్ సిటీజన్స్ కు ప్రత్యేక రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారికి అండగా ఉంటున్నదని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్, సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ ఆధ్వర్యంలో ఆయా సంఘాల ప్రతినిధులు సంజయ్ కుమార్ ను కలిశారు. ఎమ్మెల్యేగా 4 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని 5 వ సంవత్సరంలో అడుగిడిన సందర్భంగా ఆయనకు 4 ఏళ్ళలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలిపే మెమోంటో అందించి ఘనంగా సన్మానించారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శనివారం జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా పెన్షనర్స్ కు శుభాకాంక్షలు తెలుపుతూ పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న హరి ఆశోక్ కుమార్ ను అభినందించారు. పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో 40 ఏళ్ళలో జరుగని అభివృద్ధిని 4 ఏళ్లలో సంజయ్ కుమార్ చూపించారని కొనియాడారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉద్యోగులకు, పెన్షనర్స్ కు, జర్నలిస్ట్ ల కునగదు రహిత వైద్య సౌకర్యాలు కల్పన నిమిత్తం వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు వినతిపత్రం ఇవ్వగా తప్పకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ , సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకుబ్, కోశాధికారి వి.ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు, కే.సత్యనారాయణ, రెవెన్యూ యాకూబ్, యూసుఫ్, కరుణ, సీనియర్ సీటీజన్స్, పెన్షనర్స్ జిల్లా, వివిధ మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్పీ అధికారులతో ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సమీక్ష సమావేశం: ఎమ్మెల్యే డా సంజయ్



జగిత్యాల, డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): ఎస్ఆర్ఎస్పీ అధికారులతో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ నిర్వహించినారు. జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఎస్ ఆర్ ఎస్పీ నీరు విడుదల చేయాలని ఎమ్మెల్యే కోరగా ఈనెల 18 నుండి నీరు విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. ధర్మ సముద్రం, కండ్ల పల్లి చెరువులకు సైతం నీరు విడుదల చేయాలని, గుట్రాజ్ పల్లి, గుల్లపెట్ లలో చెక్ డ్యాం లను త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం లో భాగంగా బీట్ బజార్ ప్రైమరీ, ఓల్డ్ హై స్కూల్, గర్ల్స్ హై స్కూల్, ఫోర్ట్ హై స్కూల్ ఉర్దూ మీడియం లలో పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో ఎస్ ఈ శ్రీనివాస్, ఈఈ ఎ హెచ్ ఖాన్, డిఈ వాజిద్ అలీ, తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభను జయప్రదం చేయండి: రైతు సంఘం జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరరావు



బోనకల్, డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి: ఈనెల 29న ఖమ్మంలో జరుగు వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతు సంఘం సంఘం జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా నాయకులు గుగులోతు నరేష్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతున్న కేరళ ముఖ్యమంత్రి పిన్నరై విజయన్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, కావున మండలంలోని వ్యవసాయ కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావినూతల ప్రజా సంఘాల నాయకులు గుగులోత్ పంతులు, డాక్టర్ గోపి , మంద వీరభద్రం , నాగరాజు, గండు సైదులు, కొమ్మినేని పిచ్చయ్య , కార్మిక సంఘం నాయకులు భానోత్ మానియా. సరిరాములు, సాధు, ధేవ్ సింగ్, స్వామి, బానోత్ నాగమ్మ ధరావత్ బుజ్జి, అచ్చమ్మ, దీప్లి ,వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పురాతన దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం



బోనకల్ డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలో,లక్ష్మీపురం గోవిందాపురం రెండు గ్రామాల మధ్య వేయి సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి పురాతన దేవాలయం రెండు గ్రామాల మధ్య కొలువై ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి గాయత్రీ మాత, భక్తాంజనేయ స్వామి, ధ్వజస్తంభం శిధిల అవస్థకు చేరినవి కనుక ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా స్వస్తి శ్రీ చాంద్రమానేనా శ్రీ శివ శుభ కృతమ సంవత్సర మార్గశిర బహుళా అష్టమి శుక్రవారం అనగా డిసెంబర్ 16వ తారీకు శుక్రవారం ఉదయం 7:56 నిమిషములకు ఉత్తరా నక్షత్ర యుక్త ధనుర్లగ్నం పుష్కరాంశం, నందు, రుత్వికులు కేతముక్కల సురేష్ శాస్త్రి, మేడేపల్లి రామకోటయ్యచారి, వేద పండితుల, నడుమ మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో సుముహూర్తమున రెండు గ్రామాల భక్తజనుల నడుమ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. రెండు గ్రామాల భక్తులు పాల్గొని నవధాన్యాలు సమర్పించి స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో, చైర్మన్ ఆలయ ధర్మకర్త, కిలారు రామ కోటేశ్వరరావు. గోవిందపురం సర్పంచ్ ఉమ్మినేని బాబు, లక్ష్మీపురం ఇన్చార్జి సర్పంచ్ గుడ్దురి ఉమా, బెజవాడ మల్లికార్జునరావు, ఉమ్మినేని కోటయ్య. శ్రీనివాస చారి రెండు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## హఠాత్ మరణానికి గురైన మంచాని నరసింహారెడ్డి సాక సంద్రంలో కుమ్మరిగూడ గ్రామం



ప్రజాపాలన షాబాద్ ::హఠాత్ మరణానికి గురైన తెలంగాణ లిఉ ద్యమకారుడు మంచాని నరసింహారెడ్డి మృతి పట్ల షాబాద్ జెడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతివ్యక్తం చేశారు.నర్సింహ్మా రెడ్డి స్వగ్రామం కుమ్మరిగూడలో జరిగిన అంత్యక్రియలో జెడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి పాల్గొనివారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభుతి తెలిపారు.ఉద్యమ కాలంలో స్వరాష్ట్రం కోసం నర్సింహ్మా రెడ్డి తపించే వాడని గుర్తుచేశారు.నరసింహారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు ఆయన కుటుంబానికి తాము ఎల్లవేళల అండగా నిలుస్తామన్న అన్నారు.షాబాద్ మండల తెలంగాణ జేఏసీ కో కన్వీనర్ మల్లారెడ్డి సర్పంచ్ పొనమోని కేతన రమేష్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్ గౌడ్, తదితరులు నర్సింహ్మా రెడ్డి మృతి పట్ల సంతాపం ప్రకటించినారు.

## బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 16ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికురాలు నరాల కమలమ్మ గారి కుమార్తె వివాహమునకై సర్పంచ్ బూడిద రామ్రెడ్డి5000రూపాయల నగదు తో పాటు క్వింటాలున్నర బియ్యం మరియు నల్లోల యాదయ్య కుమారుని వివాహానికై క్వింటాలు బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి కో ఆప్షన్ సభ్యులు మడుపు గోపాల్ బొడుసు వెంకటేష్ యాదవ్ మడుపు శ్రీశైలం నరాల సురేందర్ బూడిద జంగారెడ్డి పాల్గొన్నారు



## అవతార్ 2 ని సినిమా కాదంటున్న రామ్ గోపాల్ వర్మ




గత కొంత కాలంగా ప్రపంచ వ్యాప్తం గా సినీ ప్రేక్షకులు మరియు మీడియా సర్కిల్స్ వారు ఇండస్ట్రీ వర్గాల వారు ఎదురు చూస్తున్న అవతార్ 2 ది వే ఆఫ్ వాటర్ నేటి ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే ఈ సినిమాకు పాజిటివ్ టాక్ సొంతం అవ్వడం తో మొదటి వీకెండ్ లోనే వేల కోట్ల రూపాయల కలెక్షన్స్ నమోదు కావడం ఖాయం అంటూ బాక్సాఫీస్ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. ఈ సమయం లో సోషల్ మీడియా లో ఎక్కడ చూసినా కూడా అవతార్ 2 సినిమా గురించి చర్చ జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ సినిమా ను ఇప్పటికే చూసేసిన సినీ ప్రేమికులు తెగ రివ్యూలు రాస్తున్నారు. ఇదే క్రమంలో మన వివాదాల దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా అవతార్ 2 సినిమా కు తన రివ్యూ ఇచ్చాడు. ఆయన ట్విట్టర్ లో.. ఇప్పుడే అవతార్ 2 లో స్నానం చేశాను. దీన్ని సినిమా అని పిలిస్తే ఖచ్చితంగా అదో పెద్ద నేరం అవుతుంది. ఈ సినిమాలోని విజువల్స్.. యాక్షన్ సన్నివేశాలు జీవిత కాలం గుర్తుండి పోయేవిగా ఉంటాయి. కొద్దిసేపటి క్రితమే చూసిన ఈ సినిమా అద్భుతమైన ఫీలింగ్ ని ఇచ్చిందని పేర్కొన్నాడు. మహాద్భుతం అన్నట్లుగా రామ్ గోపాల్ వర్మ అభిప్రాయం వ్యక్తం చేశాడు. రామ్ గోపాల్ వర్మ ఏం చేసినా.. ఏం మాట్లాడినా కూడా చాలా విభిన్నంగా ఉంటుంది. జనాలు ఆయన వ్యాఖ్యలను గురించి కాస్త లోతుగా ఆలోచిస్తూ ఉంటారు. ఈ సినిమా గురించి కూడా ఆయన పాజిటివ్గా ట్వీట్ చేయడం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. తప్పకుండా ప్రతి ఒక్కరికి ఈ సినిమా నచ్చుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశాడు.

## ‘ధమాకా’ కి అన్నీ కలిసి వచ్చే అంశాలే




రవితేజ హీరోగా శ్రీలీలా హీరోయిన్ గా త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో రూపొందిన ధమాకా సినిమా విడుదలకు సిద్ధం అయ్యింది. క్రిస్మస్ కానుకగా ఈనెల 23వ తారీకు అంటే వచ్చే వారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ధమాకా సినిమా యొక్క సెన్సార్ కార్యక్రమాలు పూర్తి అయినట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించారు. మొదటి నుండి కూడా ధమాకా సినిమా యొక్క రన్ టైమ్ తక్కువగా ఉంటుందని.. ఈ మధ్య కాలంలో రన్ టైమ్ తక్కువ ఉన్న సినిమాలకు మంచి టాక్ వస్తుంది కనుక అదే ఫార్ములాను ధమాకా మేకర్స్ కూడా ఫాలో అవుతున్నారు అంటూ వార్తలు వచ్చాయి. అన్నట్లుగానే ధమాకా సినిమా యొక్క రన్ టైమ్ చాలా తక్కువగా ఉంది. ధమాకా సెన్సార్ రన్ టైమ్ 138 నిమిషాలు( 2 గంటల 18 నిమిషాలు) గా కన్ఫర్మ్ అయ్యింది. పెద్ద హీరోల సినిమాలు మినిమంగా రెండున్నర గంటల నిడివి ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అయితే ఈ సినిమా కు దాదాపుగా పావు గంట తక్కువ నిడివి ఉండటం వల్ల కలిసి వస్తుందని అంటున్నారు. క్రిస్పీ స్క్రీన్ ప్లే మరియు సన్నివేశాల వల్ల ప్రేక్షకులకు బోర్ ఫీల్ ఉ ండదు. ఎడిటింగ్ లో సాగతీత సన్నివేశాలు దాదాపుగా తీసేసినట్లుగానే అనిపిస్తుంది. అంతే కాకుండా యాక్షన్ సన్నివేశాలతో పాటు ఎంటర్ టైన్మెంట్ సన్నివేశాలు కూడా సినిమాకు హైలైట్ గా నిలుస్తాయనే నమ్మకంతో ఉ న్నారు. ఈ సినిమా లో రవితేజ పూర్వపు లుక్ లో అభిమానులను అలరించబోతున్నాడు అని పోస్టర్స్ మరియు టీజర్స్ ను చూస్తూ ఉంటే అర్థం అవుతుంది. గతంలో ఎప్పుడు లేని విధంగా ధమాకా సినిమా కోసం రవితేజ దాదాపు రెండు వారాల ముందు నుండే ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉన్నాడు. ఈ మధ్య కాలంలో ఆయన ఇంతగా ఒక సినిమా కోసం మీడియా ముందుకు రావడం ఇదే అని ఆయన అభిమానులతో పాటు ప్రతి ఒక్కరు కూడా మాట్లాడుకుంటున్నారు.

## కొత్త ఇన్నింగ్స్ కి మంచు మనోజ్ శ్రీకారం..!

మంచు మనోజ్ గత కొంత కాలంగా సినిమాలకు దూరంగా వుంటూ వస్తున్నారు. ఆయన సినిమా చేసి దాదాపు ఐదేళ్లు దాటుతోంది. 2017లో మంచు మనోజ్ హీరోగా అజయ్ం ఆంద్రూన్ నూతక్కి రూపొందించిన మూవీ ‘ఒక్కడు మిగిలాడు’. మంచు మనోజ్ భారీ అంచనాలు పెట్టుకున్న ఈ మూవీ డిజాస్టర్ అనిపించుకుని షాకిచ్చింది. వరుసగా సినిమాల ఫ్లాప్.. వ్యక్తిగత జీవితంలోనూ ఒడిదుడుకులు ఎదురవ్వడంతో మంచు మనోజ్ సినిమాలకు దూరంగా వుంటూ వస్తున్నారు. గతంలో ‘అహం బ్రహ్మాస్మి’ మూవీని రామ్ చరణ్ క్లాప్ తో ప్రారంభించి భారీ హంగామా చేసిన మంచు మనోజ్ ఆ మూవీని కూడా ప్రారంభంలోనే ఆపేశాడు. ఆ తరువాత వైఫ్ ప్రణతిరెడ్డికి



2019లో విడాకులిచ్చిన మంచు మనోజ్ అప్పటి నుంచి సినిమాలకు సినిమా ఇండస్ట్రీకీ మరింత దూరంగా వుంటూ వస్తున్నారు. దీంతో మనోజ్ ఇక సినిమాలు చేయడా? శాశ్వతంగా తను సినిమాలకు దూరమైనట్టేనా అంటూ వరుస కథనాలు వినిపించాయి. అయితే మంచు మనోజ్ మాత్రం తాను మళ్లీ సినిమాలు చేస్తానని ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో మనోజ్ సినిమాలకు శాశ్వతంగా గుడ్ బై చెప్పినట్టేనా? అంటూ నెట్టింట జోరుగా ప్రచారం జరిగింది. అయితే తాజాగా మంచు మనోజ్ స్లిమ్ లుక్ కి సంబంధించిన మార్ఫింగ్ ఫొటోలు నెట్టింట హల్ చల్ చేమయడంతో మనోజ్ మళ్లీ సినిమాల్లో నటించబోతున్నారనే ప్రచారం ఊపందుకుంది.

ఈ నేపథ్యంలో మంచు మనోజ్ శు క్రవారం కడప పెద్ద దర్గాని సంద ర్శించి మళ్లీ కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తానంటూ ప్రకటించడం విశేషం. త్వరలో కొత్త జీవితంలో పాటు కొత్త సినిమాలు ప్రారంభిస్తు న్నానని మంచు మనోజ్ శుక్రవారం ప్రకటించాడు. కడప పెద్ద దర్గాని శుక్రవారం ప్రత్యేకంగా సందర్శించి న ఆయన అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశాడు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎప్పటి నుంచో తాను దర్గాని సందర్శించాలని అనుకుంటు న్నానని.. ఇప్పటికి ఆ కల నెరవేరిం దన్నాడు. త్వరలో కుటుంబంతో కలిసి మళ్లీ దర్గాకు వస్తానని వెల్లడించాడు. గతంలో ఆపేసిన ‘అహం బ్రహ్మాస్మి’ని మంచు మనోజ్ మళ్లీ రీ స్టార్ట్ చేస్తాడా? లేక కొత్త ప్రాజెక్ట్ లని ప్రకటిస్తాడా? అన్నది తెలియాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## ప్రతీ డబ్బింగ్ మూవీ ‘కాంతార’ అవుతుందా?

ఈ మధ్య కాలంలో రిలీజైన డబ్బింగ్ సినిమాల్లో కన్నడ మూవీ ‘కాంతార’ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. రిషబ్ శెట్టి హీరోగా దర్శకుడిగా తెరకెక్కించిన ఈ సినిమా తెలుగు నాట విజయ దుంధుభి మోగించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలనే విస్మయానికి గురిచేసింది. ‘కేజీఎఫ్’ మేకర్స హొంబలే ఫిలింస్ వారు నిర్మించిన ఈ మూవీని తెలుగులో గీతా ఆర్ట్స్ వారు రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ఈ మూవీ సాధించిన వసూళ్లని దృష్టిలో పెట్టుకుని పలువురు టాలీవుడ్ ప్రొడ్యూసర్స్ ఇప్పుడు డబ్బింగ్ సినిమాల వెంట పడుతున్నారు. తాము కూడా ‘కాంతార’ తరహా విజయాన్ని దక్కించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ‘కాంతార’కు దగ్గరగా పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో సాగే సినిమాలని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా నిర్మాత సీహెచ్. సుధాకర్ బాబు మలయాళ మూవీ ‘పతోన్ పాతమ్ నూట్టండు’ని తెలుగులో ‘పులి’ పేరుతో రిలీజ్ చేయబోతున్నారు. మాలీవుడ్ సీనియర్ సూపర్ స్టార్స్ మోహన్ లాల్ మమ్ముట్టి వాయిస్ ఓవర్ అందిస్తూ స్టోరీని నెరేట్ చేశారు. సిజు విల్సన్ ‘అల్లూరి’ ఫేమ్ కయాదు లోహర్ హీరోయిన్ గా నటించింది. 19 వ శతాబ్దం నేపథ్యంలో సపాగే కథగా ఈ మూవీని రూపొందించారు. వినయన్ దర్శకత్వం వహించిన ఈ పీరియాడిక్ డ్రామాని సెప్టెంబర్ 8న మలయాళంలో రిలీజ్ చేశారు. అక్కడ మంచి విజయాన్ని సొంతం చేసుకున్న ఈ సినిమాని తెలుగులో ‘పులి’ పేరుతో రిలీజ్ చేయబోతున్నారు. తెలుగుతో పాటు తమిళ కన్నడ హిందీ భాషల్లోనూ ఈ మూవీ రిలీజ్ కానుంది. ఇప్పటి వరకు ఈ సినిమా మలయాళంలో కేవలం రూ. 8 కోట్లని మాత్రమే రాబట్టగలిగింది. ట్రావెన్ కోర్ కింగ్ డమ్




నేపథ్యంలో ఈ మూవీని రూపొందించారు. ఆనాటి ఆరట్టుపుల వేలాయుధ ఫనికర్ అగ్రవర్ణాలతో పాటు బ్రిటీష్ పాలకులపై ఎలాంటి తిరుగుబాటు చేశాడనే అంశాన్ని ఇందులో చర్చించారు. కథ మొత్తం మలయాళ నేటివిటీ నేపథ్యంలో సాగుతుంది. తెలుగు వాసన మచ్చుకైనా కనపడదు. అక్కడైతే ఒకే కానీ తెలుగు వాతావరణానికి మాత్రం ఈ మూవీ పెద్దగా ఎక్కదు. ఇవన్నీ తెలిసి కూడా ఈ సినిమాతో మేకర్స్ ‘కాంతార’ మ్యాజిక్ ని రిపీట్ చేయాలని తాపత్రయపడుతున్నారు. బోల్డ్ కంటెంట్ చాలా వరకు వున్న ఈ మూవీ నవంబర్ 7 నుంచి అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో తెలుగులో ‘పులి’ వర్కవుట్ కావడం కష్టమనే సంకేతాలు వినిపిస్తున్నాయి.

## విజయ్ కోసం దిల్రాజు పవన్ని దించేస్తున్నాడా?

టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న లేటెస్ట్ తమిళ మూవీ ‘వారీసు’. ఇళయదళపతి విజయ్ హీరోగా నటిస్తున్నాడు. వంశీ పైడిపల్లి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని తెలుగులో ‘వారసుడు’ పేరుతో భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. తమిళ తెలుగు భాషల్లో 2023 సంక్రాంతి సందర్భంగా జనవరి 12న అత్యంత భారీ స్థాయిలో ఈ మూవీని రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటికే రికార్డు స్థాయి థియేటర్లలని ఈ మూవీ కోసం దిల్ రాజు సిద్ధం చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ రిలీజ్ కి టైమ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ప్రమోషన్స్



ని జోరుగా మొదలు పెట్టేశారు. ఇప్పటికే ‘రంజితమే..’ తీ దళపతి.. ‘ అంటూ సాగే రెండు లిరికల్ వీడియోలని రిలీజ్ చేశారు. నెట్టింట ఇవి రికార్డు స్థాయి వ్యూస్ లో రికార్డులు సాధిస్తూ సినిమాపై భారీ బజ్ ని క్రియేట్ చేస్తున్నాయి. ఇదిలా వుంటే ఈ మూవీ కోసం ఏకంగా దిల్ రాజు .. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నే రంగంలోకి దించేస్తున్నట్టుగా తెలుస్తోంది. ‘వారీసు’ దిల్ రాజు నిర్మిస్తున్న మొట్టమొదటి తమిళ సినిమా. దీంతో ఈ మూవీని చాలా ప్రత్యేకంగా భావిస్తూ రిలీజ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలో ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ని చెన్నైలో అత్యంత భారీ స్థాయిలో అట్టహాసంగా దిల్ రాజు ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. ఈ భారీ ఈవెంట్ కు అక్కడి సూపర్ స్టార్లతో పాటు క్రేజీ స్టార్లని సెలబ్రిటీలని ఆహ్వానించబోతున్నట్టుగా తెలుస్తోంది. ఆ తరువాత హైదరాబాద్ లో హీరో విజయ్ తో పాటు పలువురు టాలీవుడ్ సెలబ్రిటీలు పాల్గొనగా భారీ స్థాయిలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ని నిర్వహించబోతున్నాడట. తెలుగు వెర్షన్ ‘వారసుడు’ ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ని ఛీఫ్ గెస్ట్ గా ఆహ్వానిస్తున్నాడని ఇప్పటికే పవన్ తో ఈ విషయమై చర్చలు కూడా జరుపుతున్నాడని ఈవెంట్ కు రావడానికి పవన్ కూడా సుముఖతని వ్యక్తం చేశాడ తెలిసింది.

## 100 కోట్లు తీసుకునే వాళ్లతో ఇండస్ట్రీకి నష్టమే!

బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్దిఖీ ప్రయోగాల గురించి చెప్పాల్సిన పనిలేదు. వెండి తెరపై ఆయన చేయని ప్రయోగమంటూ ఉండదు. వైవిధ్యమైన పాత్రలకు పెట్టింది పేరుగా నిలిచిన ఏకైక నటుడాయన. ఎలాంటి పాత్రలోనైనా ఒదిగిపోయే నట దిగ్గజం. థియేటర్ సహా ఓటీటీలోనూ సంచలనం రేపుతున్నాడంటే? అతని ప్రతిభని కొలమానం ఎలా? అతని నటన మెచ్చని ప్రేక్షకుడు ఉండడు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా బాలీవుడ్ కి వచ్చి ఎదిగిన గొప్ప నటుడాయన. తాజాగా నవాజుసద్దీన్ బాలీవుడ్ ఇండస్ట్రీని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. అత్యధిక పారితోషికం తీసుకునే నటుల వల్ల సినిమాలకి నష్టం కలుగుతుందని ఆరోపించారు. దీని వల్ల సినిమా నిర్మాణ వ్యయం భారీగా పెరుగుతుంది. చివరికి అది లాభాలపై ప్రభావం చూపిస్తుంది. బాక్సాఫీస్ వద్ద వసూళ్లని గమనించడం నిర్మాత బాధ్యత. టిక్కెట్ ధరలు.. అమ్మకాల గురించి నటీనటులు బాధపడాల్సిన పనిలేదు. అయినా ఒక నటుడు బాక్సాఫీస్ కలెక్షన్ల గురించి ఎందుకు మాట్లాడుతున్నాడు? ఇది కూడా ఒకరకమైన అవినీతిగానే భావించాలి.



ఎవరైతే 100 కోట్లు పారితోషికం తీసుకుంటున్నారో వాళ్ల వల్ల ఆ సినిమాలకు నష్టమే. తక్కువ బడ్జెట్ తో నిర్మించిన సినిమాలు ఎప్పుడు నష్టపోవు. ఒకవేళ నష్టాలు వచ్చినా భారీగా ఉండవు. కానీ కొన్ని సినిమాలకు పరిమితి మించి ఖర్చు చేస్తున్నారు. ఇది ఏ సినిమాకి అవసరం. నటులు...దర్శకులు..రచయితలు కాదు. బడ్జెట్ మాత్రమే సినిమా హిట్ లేదా ఫ్లాప్ ని డిసైడ్ చేస్తుందన్నది తన అభిప్రాయంగా చెప్పుకొచ్చారు. చిన్న సినిమాలతోనే పరిశ్రమ కళకళలాడుతుందని టాలీవుడ్ సైతం చాలా సందర్భాల్లో అభిప్రాయపడింది. అగ్ర హీరోల సినిమాలు ఏడాదికి ఒకటి రిలీజ్ అయితే చిన్న సినిమాలు.. పరిమిత బడ్జెట్ లో రూపొందిన సినిమాలు సక్సెస్ అయితే లాభాలు ఆశించిన దాని కంటే ఎక్కువగా ఉంటున్నాయి.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part ‘A’), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989